




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 167 వెల : 4 ఆదివారం 01 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ



## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా

# జవాబిచ్చాం

**భోపాల్,మే 31:** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశ నాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని వివరాలు 2లో

## రాష్ట్రంలో గోశాలల

# ఏర్పాటుకు కమిటీ

☛పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి ☛కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి ☛తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన ☛అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**/హైదరాబాద్,మే 31:** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ-పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో వివరాలు 2లో

## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

- ఏడు మరణాలు నమోదు



**/న్యూఢిల్లీ,మే 31:** దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు వివరాలు 2లో

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా


☛వారితో ప్రజలకు ఏం ఉపయోగం
☛కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
☛సైన్యం ఆత్మస్థైర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
☛మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



**/కరీంనగర్,మే 31:** భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్-భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని వివరాలు 2లో

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

☛తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
☛ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
☛ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



**/హైదరాబాద్,మే31:** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృ ద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన వివరాలు 2లో

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

☛సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
☛ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
☛రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**న్యూఢిల్లీ,మే 31:** చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహాన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. వివరాలు 2లో




వివరాలు 2లో

## మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

## ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం



వివరాలు 2లో

## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి

# కట్టుబడి ఉన్నాం

- ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి



**/భద్రాచలం,మే31:** ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుక బడిన వర్గాలను దృష్టిలో పెట్టు-కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు- కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహా రాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళ లో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహా రాష్ట్రలో 424, ఢిల్లీలొ 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే.. ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరే షన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

**- అందాల కిరీటం దక్కించుకున్న థాయీ యువతి**




/హైదరాబాద్,మే31: 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పాలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.

# కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్



/హైదరాబాద్,మే31: కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొ డుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచా లని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.

# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూవి) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇందౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ-కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఆర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఆర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఆర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపొందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడ తాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరి ంచాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

(మొదటి పేజీ తరువాయి)




పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురో గతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగా ల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు.

# జాగృతి సంస్థ.. తెలంగాణ ప్రజల గొంతుక: కవిత



/హైదరాబాద్,మే31: తెలంగాణ ప్రజల గొంతుక జాగృతి సంస్థ అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్ల అయిందని.. మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ జాగృతి సంస్థ పుట్టిందని చెప్పారు. యూఎస్ నుంచి వచ్చాక జయశంకర్ మాకు మార్గదర్శనం చేశారని తెలిపారు. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నా.. ఏదో కొంత గ్యాప్ ఉందని%ౌ% ఆ గ్యాప్‌ను ఫిల్ చేయాలని జయశంకర్ తనకు సూచించారని ఆమె అన్నారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయని కవిత చెప్పారు. కాగా, ఇందిరాపార్క్ వద్ద ఉన్న తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని మూసివేసి.. బంజారాహిల్స్‌లోని తన ఇంటి సమీపంలోనే కవిత కొత్త ఆఫీస్ ను ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

**● అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**



/హైదరాబాద్,మే31: ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్‌లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు






**కరీంనగర్ మే 31 :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీ కె వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని సీతారాంపురం లోని జిల్లా సెంట్రింగ్ ఓనర్స్ సొసైటీ భవనంలో చట్టాలపై అవగాహన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పొగాకు వాడకం వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యల గురించి, పొగాకు వాడటం వలన ప్రతి సంవత్సరం క్యాన్సర్ రోగుల సంఖ్య పెరిగిపోతుందని క్యాన్సర్ కు పొగాకు వాడటం ఒక ముఖ్య కారణమని తెలిపారు. బహిరంగంగా పొగ త్రాగడం నేరం అని చట్టా ప్రాకారం జరిమానా విధించే అవకాశం ఉందని, మైనర్ లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం అని తెలియజేశారు, ఇట్టి కార్యక్రమంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా హాజరైన కార్మికులతో పొగాకు వాడటం నిర్మూలించుట కోసం ప్రతిజ్ఞ చేపించారు, ఈ సందర్భంగా ఏ విధమైన చట్టపరమైన సమస్య తలెత్తిన న్యాయసేవాదికార సంస్థని సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జేఏసీ అధ్యక్షుడు కన్నం లక్ష్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు నారాయణ, మీస రాజయ్య మరియు వివిధ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవం

**సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు..**





**సిద్దిపేట జిల్లా** అమ్మవారి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. కేసీఆర్ ప్రభుత్వంలో మత్స్యకారులకు లూనాలు, ఆటోలు, ఐస్ బాక్సులు పంపిణి చేయడం జరిగింది.కేసీఆర్ హయాంలో వెయ్యి కోట్లతో గంగపుత్రుల అభివృద్ధి జరిగింది. కాలమైనా కాకపోయినా చెరువులను కాళేశ్వరంతో నింపాము. యాసంగి పంట అయిపోయినంక కూడా చెరువు నిండుగా ఉంది. ఇది కేసీఆర్ గారు చేసిన కృషి. కొంతమంది మూరు?లు హైదరాబాదులో ఉండి కనులు ఉండి కనలేరు, చెవులు ఉండి వినలేని వాళ్ళు మాట్లాడుతున్నారు. ఉత్తంకుమార్ రెడ్డికి జ్ఞానము ఉందో లేదో తెలియదు. కాళేశ్వరం తో ఒక ఎకరం పారలేదు అంటాడు.రంగనాయక సాగర్ కాళేశ్వరం లో భాగంగా రంగనాయక సాగర్ నుండి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిండు. మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివి?కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు అన్నం తింటున్నరో, పెంట తింటున్నారో అర్థం కాదు. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు. కాళేశ్వరం లేనే లేదు అన్నోళ్ళకి పండిన పంట తెలియదా? గంగపుత్రులకు, ముదిరాజులకు ఈ ప్రభుత్వం రూపాయి సహాయం చేయలేదు. కేసీఆర్ బతుకుదెరువు చూపించిండు. ఈ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రాజెక్టుల్లో, చెరువుల్లో సకాలంలో చాప పిల్లలు పోసేటోళ్ళు. ఊర్లలో పోతే చేతులలో పైసలు లేని పరిస్థితి అయింది. వానాకాలం, యాసంగి రైతుబంధు సకాలంలో పడేది కేసీఆర్ ఉన్నప్పుడు. రైతుబంధు వానకాలం ఎగ్గొట్టిండు. యాసంగి రైతుబంధు చారనిచ్చిండు. ధరణిని ఎగ్గొట్టిండు రేవంత్ రెడ్డి.రుణమాఫీ కూడా పావుల మందికైనా మందికి కాలేదు. అంతా మోసం. దౌఖానలో కేసీఆర్ కిట్టు బందు, ముసలోళ్ల పెన్షన్ 4000 అన్నాడు మధ్యలో రెండు నెలల ఎగొట్టిండు. ప్రజలను గోసపుచ్చుకుంటున్నడు రేవంత్ రెడ్డి. ఈరోజు కేసీఆర్ లేని లోటు ప్రజలు గమనిస్తున్నారు. రేవంత్ కాంగ్రెస్ పాలనలో భూముల రేట్లు చాలా తగ్గినయి.రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు. సద్ది తిన్న రేవు తల్వాలి. ఏడాదిన్నర అయితుంది. ఏమన్నా ఇచ్చిందా కాంగ్రెస్? ఉన్నది ఉడవెక్కిండు తప్ప ఇచ్చిందేమీ లేదు. రైతు బీమా బందు పెట్టిండు. చనిపోయిన రైతులకు రైతు బీమా ఇవ్వడం లేదు. నాలుగు నెలల నుండి రైతు బీమా ప్రీమియం కట్టడం లేదు. బూతులు తిట్టడం తప్ప ఒక్క పనికొచ్చే పని ఈ ముఖ్యమంత్రి చేశాడా. మల్లి కేసీఆర్ రావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారు. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. రాఘవపూర్ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసింది. నాలుగు దిక్కుల రోడ్లు వేసాం, ఏది అడిగిన ఇస్థాము. అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాం. నా సాయి శక్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తాం....

## జర్నలిస్ట్ మదిరాజు సురేష్ మృతి పట్ల ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి సంతాపం

**ఉప్పల్, మే 31 (న్యూస్ 9):** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి జర్నలిస్టు మదిరాజు సురేష్ అకాల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉప్పల్ ప్రెస్‌క్లబ్ సభ్యుడిగా ఉన్న మదిరాజు సురేష్ మృతి వార్త తనను ఎంతో కలచివేసిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు దివంగత జర్నలిస్టు కుటుంబానికి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అందజేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మదిరాజు సురేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మహంకాళి అమ్మ దేవాలయ ఉత్సవాలు



**నారాయణ రావు పేట మండలం గుర్రాల గొంది గ్రామం లో జరిగిన మహంకాళి అమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు.. ఈ సందర్బంగా హరీష్ రావు మాట్లాడుతు..**

**సిద్దిపేట జిల్లా** బీఆర్ఎస్ హయాంలో కెసిఆర్ ఆశీస్సులతో సిద్దిపేటలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చేసుకున్నాం...



గుర్రాల గొంది గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకున్నాం..రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాటలు ఎక్కువ చేతలు తక్కువ అయ్యాయి.. రుణమాఫీ అందరికి అయ్యిందని అబద్దాలు చెపుతున్న రేవంత్ రెడ్డి. అబద్దాలు కూడా నిర్భయంగా మాట్లాడగలడు. ఈ ఊర్లో అయినా 100% రుణమాఫీ జరిగితే ముక్కు నేలకు రాస్త అని సవాల్ చేసిన సీఎం పత్తకు లేడు. వానకాలం రైతు బంధు ఎగొట్టిండు..యాసంగి కూడా పావలా మందికి మాత్రమే రైతు బందు పడ్డది. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎవరైనా రైతు చనిపోతే దశదినకర్మ అయ్యేలోపే రైతు భీమ ఇచ్చే వాళ్ళం ఈ రేవంత్ రెడ్డి వచ్చాక అది కూడా బంద్ అయ్యింది. గ్రామపంచాయితీ కార్మికులకు కూడా జీతాలు ఇవ్వలేని స్థితిలో ఇవ్వాళా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది..క200 ఉన్న పింఛన్ 2వేలు చేసింది కెసిఆర్. 4000 ఇస్తానన్న రేవంత్ రెడ్డి పాత పింఛన్ నే ఇచ్చుకుంటా రెండు నెలలు ఎగొట్టాడు. దే వుణ్ణే మోసం చేసిన రేవంత్ రెడ్డికి ముసలోల్లను మోసం చెయ్యడం ఓ లెక్కన... దేవుని మీద ఒట్టు పెట్టి మాట తప్పినవాడు ఎవరైనా ఈ భూమి మీద ఉన్నాడు అంటే అది రేవంత్ రెడ్డి మాత్రమే. ఉన్నది మాట్లాడితే కేసులు పెడతా ఉన్నాడు...కాళేశ్వరం రాకముందు 400 ఫీట్లు బోరేసిన నీళ్లు పడకపోవు. ఇవాళ కాళేశ్వరం వల్లే ఎండాకాలంలో కూడా చెరువులు మత్తడ్లు దుంకుతున్నాయి.. అబద్దాలు చెప్తూ అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు అవ్వే అబద్దాలను కొనసాగిస్తూ పాలన నెట్టుకొస్తున్నారు. కెసిఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుంది... కెసిఆర్ హయాంలో ఎకరం 40 లక్షలు ఉన్న భూమి ఇప్పుడు 20లక్షలకు కుడా అమ్ముడుపోని దుస్థితి..

ప్రజలకు పాలేందో నీళ్ళెందో అర్థం అయి పోయింది. మాట మీద నిలబడే వాళ్ళు ఎవరో..ఉత్త మాటలు చెప్పే వాళ్ళు ఎవరో ప్రజల మదిలో ఉంది. మల్లి మంచి రోజులు వస్తాయి...

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిటైర్ అవుతున్న న్యాయమూర్తి ఆర్. రఘునాథ్ రెడ్డికి ఘన సన్మానం

**ఉప్పల్, మే 31 (న్యూస్ 9):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా న్యాయస్థానం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ చేస్తున్న మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి ఆర్. రఘునాథ్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సన్మానించారు. రఘునాథ్ రెడ్డి న్యాయవ్యవస్థలో తన విశిష్ట సేవలను 1988లో కోర్టు స్టెనోగ్రాఫర్‌గా ప్రారంభించారు. ఆ తర్వాత 2004లో జూనియర్ సివిల్ జడ్జిగా పదోన్నతి పొంది, అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదవీ విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్. శ్రీదేవి గారు, సీనియర్ సివిల్ జడ్జిలు కిరణ్ కుమార్, సూరి కృష్ణ, జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెవూరి అమరేందర్ రెడ్డి, అసోసి



యేషన్ కార్యదర్శి బాపిరెడ్డి, కార్యవర్గ సభ్యులు మాధవి ధనలక్ష్మి, రేణుక, వెంకటేష్, మురళి, శివకుమార్, రాధ ప్రసన్న, దినేష్, సొరేష్, సాయి సందీప్, ప్రశాంత్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో సీనియర్, జూనియర్ మరియు మహిళా న్యాయ వాదులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చదువు చారడు బలపాలు దోసెడు.

**ప్రణాళిక లేని ప్రైవేటు ఫీజుల... పట్టించుకోని ప్రభుత్వాలు వారి ఎదుగుదల గురించి రాజకీయాలు... ప్రజలకు మేల్ ఎక్కడ అంటున్న ప్రజలు ప్రభుత్వం ఈ అకాడమీ లో ప్రవేటు ఫీజుల ప్రణాళిక చేపట్టాలి అంటున్న ప్రజలు.**






**సిద్దిపేట జిల్లా** సిద్ధిపేట ప్రతినిధి : తెలంగాణలో జూన్ 12 స్కూల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో... స్కూల్ ల గురించి ప్రైవేట్ స్కూలు ఫీజుల ప్రణాళికల గురించి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా వ్యవహరిస్తుంది అంటున్న ప్రజలు. విద్యాశాఖ మంత్రి పదవి బాధ్యతలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ అకాడమీ లో చర్యలు తీసుకుంటారా అనేది ప్రశ్నార్థంగా మిగిలింది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గురించి చేపట్టిన మార్పులలో ప్రవేట్ స్కూల్లో ఫీజుల పైన ప్రణాళిక చర్యలు తీసుకుంటారని అనిపించడం లేదు... ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్లో ప్రజలను ఆశ చూపే విధంగా ప్రయత్నిస్తున్నారు తప్ప ప్రజలకు ప్రైవేట్ ఫీజుల విషయంలో మేలు చేయడంలో విఫలం.... రాజకీయంగా ఎదుగుదల గురించి పాకులాడుతు న్నారు తప్ప . తల్లిదండ్రుల ఆశలు ఆడియోశలుగా కనిపిస్తునా న్నయని అంటున్న ప్రజలు . ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు బారెడు బలపాలు దోసెడు అన్నట్టుగా ఉన్నాయి. వీటి పైన ప్రభుత్వాలు ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని. పోయిన అకాడమీ సంవత్సరం లో పత్రికలలో వార్తలు ప్రచురించిన పట్టించుకోని ప్రభుత్వం. ఈసారైనా పట్టించుకుంటారేమో అని తల్లిదండ్రులు కళ్ళల్లో కొవ్వొత్తులుగా వెలిగించుకొని వేచి చూస్తున్నారు. వారి ఆశలు అడియాసలుగా మారినాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## విస్సన్నపేటలో 12 కుటుంబాల యొక్క ప్రధాన రహదారి దౌర్జన్యంగా నిర్బంధనం

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్న పేట మండలం ఏ కొండూరు రోడ్డు లోని ఆకుల వారి వీధి లో స్వప్రయోజనం కోసం 12 కుటుంబాల రాకపోకల 18 అడుగుల రోడ్డు ను ఆక్రమించుకునే ఉద్దేశంతో గత కొన్ని సంవత్సరాలుగా ఆకుల వెంకట రమాదేవి,ఆకుల మంగమ్మ అనే వారు ఆకుల ఉదయ శంకర్ తానొక మీడియా బ్యూరో అని చెప్పుకుంటూ రమాదేవి మంగమ్మలతో ఆ రోడ్డులో ఉన్న గృహాల వారిని దుర్భాషలాడుతూ రాకపోకలను నిర్బంధిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు బాధిత కుటుంబాల వారు మీడియా సమావేశంలో వాపోయారు,వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక విస్సన్నపేటలోని ఆకులవారి వీధిలో నివాస యోగ్యమైన స్థలాలను సరైన కొలతలతోను రహదారికి హక్కులతో కొనుక్కొని పక్కా రిజిస్ట్రేషన్ చేయించుకొని సుమారు 12 కుటుంబాల వారు నివాసం ఉంటున్నారు అయితే అదే రోడ్డులో నివాసం ఉండే సదరు వ్యక్తి వెంకట రమాదేవి మంగమ్మల కుటుంబ సభ్యులు అయిన ఉదయ్ శంకర్ కలిసి ప్రధాన రహదారికి అడ్డ పడుతూ ఎవరు ఈ దారిలో తిరగటానికిని వీలు లేదని ఇది మా సొంత స్థలం అంటూ అడ్డ చెబుతున్న నేపద్యంలో బాధిత వ్యక్తులు అసలు ఈ స్థలాల పూర్వీకులు అయిన ఆకుల శ్రీరాములు,ఆకుల పుల్లయ్య,ఆకుల భీమయ్య వార్ల తాలూకా ఆస్తిలో వారి అవసరాల నిమిత్తం అమ్ముకోవటం జరిగింది,దాని పూర్తి వివారి తెలిసిన ఆకుల వారి వంశస్తుడు ఆకుల రాజేష్ మాట్లాడుతూ మా పూర్వీకులు రోడ్డులో నివసిస్తున్న 12 కుటుంబాలవారికి సరైన కొలతలతో రాకపోకలకు అనుకూలమైన మూజువానిగా 18 అడుగుల రోడ్డు లో హక్కు దారులను చేస్తూ రిజిస్ట్రేషన్ చేయటం జరిగిందనీ తమకు ఉన్న న్యాయపరమైన హక్కులతో ఆ భూమికి సంబంధించిన రిస్ట్రేషన్ పత్రాలతో కోర్టును ఆశ్రయించటం జరిగింది కోర్టు వారు స్టే



ఇవ్వటమే కాక ఆ రహదారికి హక్కు దారులుగా పరిగణించి అధికారికంగా రోడ్డులో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా రోడ్డును సరి చేయవలసిందిగా మరియు రోడ్డును అభివృద్ధి దిశగా గ్రామ పంచాయతీ వారి సహకారంతో మండల అధికారుల ఆధ్వర్యంలో పని చేయటానికి వచ్చిన ప్రొక్లెన్ ను అడ్డుకొని పనులను ఆపివేయడం కాకుండా అసభ్య పదజాలంతో దుర్భాసలు ఆడుతూ ప్రభుత్వ అధికారుల మాటలను కూడా ఖాతరు చేయకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు.అంతే కాకుండా వివిధ మాధ్యమాలలో బాధిత కుటుంబాల వారిపై చెడు ప్రచారం చేస్తూ ఆకుల ఉదయ్ శంకర్ అనే వ్యక్తి నేను మీడియా బ్యూరో అని చెప్పుకుంటూ ఈ వీధిలో కనీసం వీధి దీపాలు కూడా వెలగకుండా అడ్డుపడుతూ సాక్షాత్తు విద్యుత్తు శాఖ వారిని కూడా బెదిరించటం జరిగిందని వాపోయారు,ఇది ఇలా ఉంటే విస్సన్నపేట నుండి ఏ కొండూరు వెళ్ళే ప్రధాన రహదారిని సైతం ఆక్రమించి వ్యాపార దుకాణానికి పటిష్ట నిర్మాణం చెయ్యటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది.కనుక సంబంధిత అధికారులు దీనిపై పూర్తి విచారణ జరిపి తగు న్యాయం చెయ్యాలని అలాగే ఉదయ్ శంకర్ ఏ మీడియా సంస్థలో పని చేస్తున్నారో కూడా విచారణ జరిపి ఆకుల వారి వీధిలో ఉంటున్న కుంటుబాల వారు ఆవేదన అర్థం చేసుకొని న్యాయంచెయ్యాల వారి బాధను వ్యక్త పరిచారు.

# జూన్ 3 నుంచి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

**జూన్ 03 వ తేదీ నుంచి 20 వ తేదీ వరకులి ఉదయం 09.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల దాకా నిర్వహణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్డీవోలు, తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో సమీక్ష సమావేశం**





**రాజన్న సిరిసిల్ల, మే 31 :** వచ్చేనెల జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులపై జిల్లాలోని ఆర్డీవోలు, అన్ని మండలాల తహసీల్దార్లు, డీటీలు, ఆర్ఐలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ, అప్లికేషన్లు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాల్లో వచ్చే నెలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి మండలంలో నిర్వహించే సదస్సులపై రెండు రోజుల ముందుగా ఆయా గ్రామాలకు సమాచారం ఇవ్వాలని, అప్లికేషన్ తో పాటు ఇవ్వాల్సిన పత్రాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సదస్సులు నిర్వహించాలని తెలిపారు. సదస్సులు నిర్వహించే చోట హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, అప్లికేషన్ ఫారాలు ఇతర కావాల్సిన సామగ్రిని అందుబాటులో ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. అప్లికేషన్ పూర్తిగా పక్కా సమాచారంతో నింపాలని తెలిపారు. ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షించాలని స్పష్టం చేశారు. భూములకు సంబంధించి వచ్చే అప్లికేషన్ వివరాలు ఒక రిజిస్టర్ ఏర్పాటు చేసి దానిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. అప్లికేషన్ లు ప్రతి అంశం చక్కగా రాయాలని అప్లికేషన్ స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రిసీవ్డ్ కాఫీ అందజేయాలని, వారి కోసం ప్రత్యేకంగా సిబ్బంది నియమించి రాయించాలని సూచించారు. అందరూ సమన్వయంతో పనిచేసే సదస్సులను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలంలో రెండు టీములు ఏర్పాటు చేయాలని ఒక టీముకు తహసిల్దార్, మరొక టీంకు డిప్యూటీ తాసిల్దార్ నేతృత్వం వహించాలని సూచించారు.

ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు సదస్సులకు వచ్చే ముందు తమ భూమికి సంబంధించిన పత్రాలను వెంట తీసుకెళ్లాలని కలెక్టర్ చూపించారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# చిన్నకోడెపాకలో భూలక్ష్మీ బొడ్రాయి ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్



**కొత్తపల్లిగోరి, మే 31**భూపాల పల్లి నియోజక వర్గం కొత్తపల్లి గోరి మండలం చిన్న కోడెపాక గ్రామంలో శ్రీ భూలక్ష్మీ బొడ్రాయి ప్రతి ష్టాపన మహెూత్సవంలో ఈరోజు శనివా రం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఎమ్మెల్యేకు బొడ్రాయి కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాల, బొడ్రాయి వద్ద టెంకాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. చిన్నకోడెపాక గ్రామ అభివృద్ధికి అన్నివిధాలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం,లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు.నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..ప్రోటీన్ బార్ల ప్రాబల్యం %-% ఆరోగ్య ప్రదాతలా?ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో, అవి విస్తృత ఫిట్‌నెస్ మార్కెట్‌లో స్థానం సంపాదించుకున్నాయి. పెరుగుతున్న ఫిట్‌నెస్ పోకడలు, సోషల్ మీడియా వాటి విస్తృత వినియోగానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.అయితే, ఉదయాన్నే భోజనం వండుకోవడానికి సమయం లేని నేటి తొందరపాటు జీవనశైలిలో, ఈ బార్‌లు ఆఫీసు బ్యాగుల్లోకి దూసుకుపోయాయి. కానీ, ప్రోటీన్ బార్‌లు మీ అల్పాహారాన్ని భర్తీ చేయగలవా? నిపుణులు దీన్ని 'ఘోరమైన ఆలోచన'గా పరిగణిస్తున్నారు. ప్రోటీన్ బార్‌లు, ప్రోటీన్ పౌడర్ల మాదిరిగానే, సప్లిమెంట్ (అనుబంధ ఆహారం) కేటగిరీ కిందకు వస్తాయి.ప్రోటీన్ బార్‌లను ఎంత మోతాదులో తీసుకోవాలి?కొన్ని ప్రోటీన్ బార్‌లలో 10 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది, అయితే 20 గ్రాముల ప్రోటీన్, 10 గ్రాముల ఫైబర్, చక్కెర లేని, మరియు జీర్ణ సమస్యలను కలిగించని స్వీటెనర్లు లేని బార్‌ను ఎంచుకోవాలని సిఫార్సు చేయబడింది. రోజుకు ఒకటి లేదా రెండు ప్రోటీన్ బార్‌లను అనుబంధంగా, రోజంతా సమతుల్య ఆహారంతో పాటు తీసుకోవడం ఆమోదయోగ్యంగా పరిగణించబడుతుంది.లాభాలు:క్రీడాకారులకు, ముఖ్యంగా వ్యాయామం ముందు, తరువాత తక్షణ ప్రోటీన్, శక్తి అవసరాలను తీర్చడానికి ప్రోటీన్ బార్‌లు సహాయపడతాయి. ఇవి కండరాల పెరుగుదల, మరమ్మతుకు మద్దతు ఇస్తాయి. త్వరిత పోషకాహార అవసరాలకు ఇవి మంచి ఎంపిక కాగలవు. ప్రోటీన్ బార్‌లు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను నిర్వహించడానికి, సంతృప్తికరమైన అనుభూతిని అందించడానికి సహాయపడతాయి. విటమిన్లు, ఖనిజాలు కలిపిన ఫోర్టిఫైడ్ ప్రోటీన్ బార్‌లలో అదనపు ప్రయోజనాలు ఉంటాయి. నష్టాలు:ప్రోటీన్ బార్‌లలో తరచుగా అధిక కొవ్వు, చక్కెర, కృత్రిమ స్వీటెనర్లు ఉంటాయి. ఇవి అధికంగా ప్రాసెస్ చేయబడినవి. ఇవి పూర్తిగా సమతుల్యమైన భోజనం కాదు, దీర్ఘకాలికంగా భోజన ప్రత్యామ్నాయంగా ఉపయోగించకూడదు. అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్ల కండరాలు ఎక్కువగా అభివృద్ధి చెందవు. బదులుగా, ఇది కాలేయం, మూత్రపిండాలపై ఒత్తిడిని కలిగించవచ్చు, నిర్జలీకరణ ప్రమాదాన్ని పెంచుతుంది. పిల్లలకు వీటిని రికమెండ్ చేయరు.

# పెరుగు తింటున్నారా..? ఈ సమస్యలుంటే అస్సలు తినకూడదంట..

పెరుగు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది.. ఎముకలు బలంగా మారుతాయి.. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ సమస్యలు మెరుగుపడతాయి.. అయితే.. పెరుగు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. పెరుగు అందరికీ ప్రయోజనకరం కాదన్న విషయం మీకు తెలుసా..?పెరుగు తినడం వల్ల కొంతమందికి వారి సమస్యలు మరింత పెరుగుతాయి. భారతదేశంలోని దాదాపు ప్రతి ఇంట్లో పెరుగు తింటారు.. తయారు చేస్తారు. పెరుగు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్న ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారం. పెరుగులో ప్రోబయోటిక్స్, కాల్షియం, విటమిన్ బి, ప్రోటీన్లు లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఇవి అనేక ఆరోగ్య సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి.దీన్ని తినడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది..ఎముకలు బలంగా మారుతాయి.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మ సమస్యలు మెరుగుపడతాయి..అయితే.. పెరుగు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నప్పటికీ.. పెరుగు అందరికీ ప్రయోజనకరం కాదన్న విషయం మీకు తెలుసా..?పెరుగు తినడం వల్ల కొంతమంది కి, వారి సమస్యలు మరింత పెరుగుతాయి.కొన్ని సమస్యలతో బాధపడుతున్న వారు పెరుగుకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు ఆయుర్వేద నిపుణులు..4 సమస్యల్లో పెరుగు తినకూడదంటున్నారు..ఎలాంటి వ్యక్తులు పెరుగు తినకూడదు.నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం..సైనస్..దగ్గు, కఫం లేదా కఫంతో బాధపడేవారు పెరుగు తినకుండా ఉండాలి. ఆయుర్వేదం ప్రకారం, పెరుగును "కఫవర్ధక్" అని పిలుస్తారు. అంటే దీనిని తినడం వల్ల శరీరంలో శ్లేష్మం పెరుగుతుంది.ముఖ్యంగా రాత్రిపూట పెరుగు తినడం వల్ల ఈ సమస్య మరింత పెరుగుతుంది. దీనివల్ల గొంతు నొప్పి, జలుబు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది. మీరు అలాంటి సమస్యను ఎదుర్కొంటూ పెరుగు తినవలసి వస్తే,కాల్చిన జీలకర్ర లేదా నల్ల మిరియాలు వేసి తినండి.ఆస్తమా..ఆస్తమా రోగులకు కూడా పెరుగు అంత మంచిది కాదు. ఆస్తమా ఉన్న వారు చలి, శ్లేష్మం ఉత్పత్తి చేసే వస్తువులకు దూరంగా ఉండాలని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. పెరుగు తినడం వల్ల వారి శ్వాస సమస్య పెరుగుతుంది.ముఖ్యంగా చల్లగా లేదా రిఫ్రిజిరేటెడ్ పెరుగు కూడా ఆస్తమా దాడులకు కారణమవుతుంది. ఆస్తమా రోగులు వైద్యుడి సలహా మేరకు మాత్రమే పెరుగు తినాలి.జీర్ణశక్తి తగ్గడం లేదా కడుపులో వాయువు..జీర్ణశక్తి తగ్గడం లేదా కడుపులో వాయువు పెరగడం సమస్య లు వస్తాయి..పెరుగులో లాక్టోస్ ఉంటుం ది.. కాబట్టి లాక్టోస్ అసహనం ఉన్నవారు పెరుగుకు దూరంగా ఉండాలి. లాక్టోస్ అసహనంతో బాధపడేవారు పెరుగును సులభంగా జీర్ణం చేసుకోలేరు.

# రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**రేగొండ ప్రతినిధి మే 31** :రైతు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు . ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, రైతులు ఆధునిక వ్యవసాయ విధానంలో ఉత్పత్తి పెంచుకొని ఆదాయం పొందాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పంటల మార్పిడి చేసి అత్యధిక దిగుబడులు పొందాలని సూచించారు. భూసారాన్ని కాపాడటం కొరకు సేంద్రీయ పద్ధతిలో లాభసాటి వ్యవసాయాన్ని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# చిట్యాలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్

### క్రీడాకారులతో కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ ఆడి సందడి చేసిన ఎమ్మెల్యే



**చిట్యాల మే 31** భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే కు అసోసియేషన్ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్ కోర్టు వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. అనం తరం అక్కడ ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఉల్లాసానికి పెంపొందించడమే కాకుండా మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని అన్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచి స్నేహపూర్వకంగా ఆడుకో వాలని అన్నారు. గెలిచినవారు ఓడిన వారిని హేళన చేయకుండా స్నేహపూర్వకంగా క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. అంతేకాకుండా క్రీడల వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని ఇటువంటి క్రీడలు ఎల్లప్పుడూ నిర్వహిం చేందుకు తన వంతుగా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్యే కొద్దిసేపు బాల్ బ్యాడ్మింటన్ క్రీడను ఆడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, క్రీడాభిమానులు ఉన్నారు.

# జనాల్లో కలవండి ప్రశాంతంగా జీవించండి

### మావోయిస్టులకు ఎస్పీ శబరీష్ పిలుపు
### 8 మంది మలేషియా సభ్యులు లొంగుబాటు



**ములుగు ప్రతినిధి మే 31** లొంగి పోయిన మావోయిస్టు మలేషియా సభ్యులు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ శనివారం రివార్డులు అందజేశారు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు ఎస్పీ మాట్లాడుతూ మావోయిస్టుల సిద్ధాంతాలు నచ్చక కొందరు అనారోగ్యం పాలై జనజీవన స్రవంతిలో కలిసే ఎందుకు వస్తున్నారని తెలిపారు జనజీవన స్రవంతిలో కలిసి ప్రజలతో సుఖంగా జీవించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం నిర్వహిస్తున్న పోరు కన్నా ఊరు నిన్న మన ఊరి తిరిగి రండి కార్యక్రమంలో ఈ భాగంగా 8 మంది మావోయిస్టులు లొంగిపోగా వారికి 25 వేల చొప్పున రివార్డులు ఎస్పీ అందజేశారు మహారాష్ట్రలోని గచ్చిరోలి జిల్లా జరవడ్డ గ్రామానికి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు దొర్పెట్టి మిర్గూ అలియాస్ లింగ అలియాస్ శివ లాల్ చత్తిస్గడ్ రాష్ట్రానికి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మనవి టిడొ మీడియం భీమా సభ్యులు వుయిక అనిత మడకం కమలేష్ సోయం భీమే మడవి మడక మదని ఇడుమ ఉన్నారు ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ డీఎస్పీ రవీందర్ సిఐ శ్రీనివాస్ ఎస్ఐలు తిరుపతిరావు తాజుద్దీన్ సిబ్బంది ఉన్నారు

# అధికారులను సన్మానించిన మంత్రి, ఎమ్మెల్యే..







**జయశంకర్ భూపాలపల్లి మే 31** :జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అధికారులను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్య క్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వ హించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు పనిచేసి విజయవంతం చేశారన్నారు. పుష్కరాలను నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో పనులు చేయడానికి ఆటంకం ఏర్పడిందని తెలిపారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ మార్గ నిర్దేశంతో 33 శాఖలకు చెందిన అటెండర్ నుంచి జిల్లా,రాష్ట్ర స్థాయి అధికారి వరకూ ప్రతి ఒక్కరూ మూడు నెలలు చాలా కష్టపడ్డారని,పుష్కరాలను విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషించారని,వారికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.ప్రమాదంలో మరణించిన కుమ్మరిపల్లి కుటుంబానికి లక్ష రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

**- మీడియాపై అక్కసు వెళ్లగక్కిన మంత్రి..**

జిల్లా అధికారులను సన్మానించే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మీడియాపై తన అక్కసును వెళ్లగక్కారు. మీడియా బాగా ప్రచారం చేసిందని చెబుతూనే, కొన్ని మీడియాలు కావాలనే దుష్ప్రచారం చేశాయని, చిన్న చిన్న సమస్యలను భూతద్దంలో పెట్టి చూపించారని చురకలు అంటించారు.

కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదని వ్యంగాస్త్రాలు సంధించారు.

**- అధికారుల విశేష కృషి: ఎమ్మెల్యే..**

జిల్లా అధికార యంత్రాంగ ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేశారని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అధికారుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం కృషి మరువలేనిదన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని చెప్పారు. కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో మృతిచెందారని, ప్రభుత్వం తరపున పరిహారం అందజేయాలని ఆయన కోరారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ ఖరేలు మాట్లాడుతూ యంత్రాంగమంతా ఒకతాటిపై నిలబడి అహర్నిశలు శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు.12 రోజులపాటు సరస్వతి పుష్కరాలను అత్యంత విజయవంతంగా నిర్వహించామని, మూడు నెలల ముందు నుంచి సమగ్ర ప్రణాళికలు చేశామని 12 సంవత్సరాలకు వచ్చే పుష్కరాలను ప్రణాళికల ప్రకారం నిర్వహించామని తెలిపారు. కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు వచ్చారని, అయినా ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎఎస్పి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉదయాన్నే ఒకే ఒక్క గ్లాస్ తాగితే చాలు..

# దెబ్బకు శరీరం మొత్తం క్లీన్.. సర్ఫ్ వేసి కడిగిసినట్టే..

ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించడం.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా మంచిది. అలాంటి మంచి ఆహారాలలో బార్లీ ఒకటి.. పోషకమైన తృణధాన్యమైన బార్లీ గింజలను పురాతన కాలం నుంచి ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. బార్లీ నీరు శరీరాన్ని డీటాక్సిఫై చేయడమే కాకుండా అనేక వ్యాధులను నివారిస్తుంది.ఎన్నో పోషకాలు దాగున్న బార్లీని చాలా మంది నిపుణులు గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ నీటిని ఉదయాన్నే రెగ్యులర్‌గా తాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. ఇది హైడ్రేషన్, జీర్ణక్రియకు సహాయపడుతుంది..కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ (డిటాక్సిఫై) చేయడానికి సహాయపడుతుంది. బార్లీ నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండిజీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఫైబర్-యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉన్న బార్లీ నీరు.. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యలు, గ్యాస్, గుండెల్లో మంట,మలబద్ధకం లాంటి పొట్ట సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది.మూత్రపిండాలు క్లీన్ అవుతాయి: బార్లీ నీటిని తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి..దీంతో శరీరం డిటాక్సిఫై అవుతుంది. అంతేకాకుండా బార్లీ మూత్రపిండాలలో హానికరమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధించడంతోపాటు..రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.బరువు తగ్గుతుంది: బరువు తగ్గడానికి బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా బార్లీనీరు డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది.శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.రక్తపోటును అదుపులో ఉంచి.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అధిక రక్తపోటుతో బాధపడే వారు బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచి..గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.డయాబెటిస్ రోగులకు మేలు: బార్లీలో అధిక ఫైబర్ ఉండటం వల్ల.. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది.కావున ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీనికోసం.. ఒక గ్లాసు నీటిలో ఒక చెంచా బార్లీ గింజలు నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం, ఆ నీటిని మరిగించి, ఆ తర్వాత త్రాగాలి.. పొడి కూడా నీటిలో వేసి మరిగించి తాగవచ్చు..

# కాపు మహిళలకు కూటమి 'గృహిణి'



**అమరావతి:**రాష్ట్రంలో కాపుల ఓటు బ్యాంకు రాజకీ యాల్లో కీలకం. రాజకీయాల్లో నాయకులు.. ఎక్కడ ఎలా ఉన్నా.. కాపులను మాత్ర తమ వైపు తిప్పుకొనే ప్రయత్నాలు మాత్రం చేస్తారు. ఈ విషయంలో 2019లో జగన్ కొంత వరకు సక్సెస్ అయ్యారు. అయితే.. తర్వా త.. కాపులకు ఇవ్వాల్సిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ సహా.. వారి డిమాండ్లను నెరవేర్చే విషయంలో జగన్ విఫలమయ్యారు. ఫలితంగా కాపులు జగన్‌కు దూరమయ్యారు. అయితే.. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన దరిమిలా.. వైసీపీలో .. కొందరికి మంత్రి పదవులు ఇచ్చారు. తద్వారా కాపులను మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు.ఇక, కాపు కార్పొరేషన్ ద్వారా కూడా.. వారికి మేలు చేసే పనులు ప్రారంభించారు. అయినా.. అసంతృప్తి పూర్తిగా చల్లారలేదు. పలితంగా కాపులు వ్యతిరేకులయ్యారు. మధ్యలో ముద్రగడ పద్మనాభం వంటివారిని వైసీపీలో చేర్చుకున్నా.. ఆ ఎఫెక్ట్ పెద్దగా పనిచేయలేదు. మొత్తంగా చూస్తే.. ఆది నుంచికాపులను మచ్చిక చేసుకునే విషయంలో చేసిన అలసత్వం.. వైసీపీకి బాగా ఇబ్బందికర పరిణామంగా మారింది. కట్ చేస్తే.. ఆ అనుభవాలు.. వైసీపీ హయాంలో కాపుల ఇక్కట్లను గమనించిన కూటమి సర్కారు ఇప్పుడు కాపుల కోసం ప్రత్యేకంగా పథకాలను వండివార్చుతోంది.దీనిలో కీలకమైంది.. కాపు సామాజిక వర్గంలో 40 ఏళ్లు పైబడిన మహిళలకు ఈ గృహిణి పథకం కింద మేలు చేయ నున్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను కూడా ప్రభుత్వం రెడీ చేస్తోంది. తద్వారా.. కాపు వర్గానికి చెందిన మహిళలకు మేలు చేయనున్నారు. ఒక్కొక్కరికీ ఈ పథకం కింద రూ.15000 ఇవ్వనున్నారు. వీటిని ఏడాదికి ఒకసారి చొప్పున ఇవ్వడం ద్వారాకాపు సామాజిక వర్గం మహిళలు తమ కాళ్లపై తాము నిలబడే దాకా ప్రభుత్వం సాయం చేయనుంది. ఇది నిరంతరాయం గా నిర్వహించేందుకు కూడా ప్రతిపాదనలు రెడీ చేస్తున్నారు.ప్రస్తుతం కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్న కొత్తపల్లి సుబ్బారాయుడు దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా కాపు సామాజిక వర్గం.. దీనికిఅనుబంధంగా ఉండే మరికొన్ని సామాజిక వర్గాలకు కూడా ఈ గృహిణి పథకం కింద.. ఏటా రూ.15 వేల చొప్పున సాయం చేయనున్నట్టు ఆయన ఇటీవల వెల్లడించారు. ఈ పథకాన్నిచంద్రబాబు ప్రకటించారని.. అయితే.. విధివిధానాల రూపకల్పన కొంత ఆలస్యమైందని చెప్పారు. త్వరలోనే మహిళలకు రూ.15 వే లచొప్పున ఇవ్వనున్నట్టు చెప్పారు. ఇలా.. కాపు సామాజిక వర్గంలో ప్రజలను ఆదుకోవడం ద్వారా ఇప్పటి నుంచి వారి ఓటు బ్యాంకును.. పాజిటివిటీని కాపాడుకునేందుకు .. ప్రభుత్వం ప్రయత్నం చేస్తుండడం గమనార్హం.

## ఇంకా మాకు అనుచరులు ఎక్కడున్నారు: వైసీపీ నేత నందిగం



**అమరావతి:**"పార్టీ ఓడిపోయింది. దాంతో పాటు మా అనుచరులు కూడా మమ్మల్ని వదిలేశారు. ఇంక మాకు అనుచరు లు ఎక్కుడున్నారు." అని.. వైసీపీ నాయకుడు, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం మాజీ ఎంపీ నందిగం సురేష్ పోలీసులతో వ్యాఖ్యానించారు. తాజాగా ఆయనను టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దీంతో స్థానిక కోర్టు ఆయనను జైలుకు తరలించింది. దీంతో పోలీసులు గతంలో ఏ జైల్లో ఉంచారో.. అదే జైల్లో అదే గదిలో పెట్టారు.ఈ కేసును మరింతలోతుగా విచారించేందుకు.. నందిగంను రెండో రోజుల పాటు పల్నాడు జిల్లా పోలీసు లు తమ కస్టడీకి తీసుకున్నారు. ఈ విచారణ కూడా.. రెండో రోజు శనివారం ముగిసింది. ఈ విచారణలో పోలీసులు పలు ప్రశ్నలు సంధించారు. టీడీపీ కార్యకర్తపై దాడి చేసింది ఎవరు? మీ అనుచరులా? అని ప్రశ్నించినప్పుడు.. తమకు అను చరులు లేరని.. పార్టీ ఓడిపోయినప్పుడే వారు తమను విడిచి పెట్టారని.. ఇప్పుడు వస్తారన్న నమ్మకం కూడా తనకులేదన్నారు.అంతేకాదు.. పార్టీ పరిస్తితి కూడా బాగోలేదని పోలీసులకు చెప్పినట్టు తెలిసింది. ఇది రాజకీయ ప్రేరేపిత కేసేనని పోలీసులకు మాజీ ఎంపీ నందిగం చెప్పారు. ఈ కేసులో తన సతీమణి బేబీలత పేరును చేర్చడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పార్టీ పరంగా తాము బాగా దెబ్బతిన్నామని.. ప్రస్తుతం ఖర్చులకు కూడా డబ్బులు లేవ ని.. జైల్లో పెడితే.. బెయిల్ కూడా తెచ్చుకునే పరిస్థితిలో తమ కుటుంబం లేదన్నట్టుగా అత్య ంత విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.ఇదిలావుంటే.. రెండు రోజుల విచారణ ముగియడంతో నం దిగ ం సురేష్‌ను తిరిగిపోలీసులు.. కోర్టుకు హాజరు పరిచారు. దీంతో స్థానిక కోర్టు ఆయనకు మ రో 14 రోజుల పాటు జైలు విధించింది. కాగా.. గతంలో నందిగం అరెస్టు కంటే ముందే పలు కేసుల్లో బెయిల్ కోసం ప్రయత్నాలు చేయగా.. ప్రస్తుత కేసులో అసలు బెయిల్ ఊసే లేకుండా పోయింది. దీనిని బట్టినందిగం ఆర్థిక సమస్యల్లో ఉన్నానని చెప్పిన మాట తెలుస్తోంది.

## అమెరికా స్కూల్లో పిల్లల తల్లులు పొట్టుపొట్టుగా కొట్టుకున్నారు



**అమెరికా:**అనుకుంటాం కానీ అమెరికా అద్భుతం.. అదీ అని. కానీ.. అక్కడా ఉండేది మను షులే. మన మాదిరే వారూ ఉంటారు. బలమైన ఆర్థిక మూలాలు మాత్రమే ఆ దేశానికి వరం. ఆ మాటకు వస్తే.. మన లాంటి దేశంలో కూడా కనిపించని దరిద్రపు ఘటనలు ఆ దేశంలో చోటు చేసుకుంటూ ఉంటాయి. నిబంధనల్ని పక్కాగా ఫాలో అవుతారని చెప్పినా.. ఆ మాటల్లో ఏ మాత్రం నిజం లేదన్న విషయం కొన్ని ఉదంతాల్ని చూసినప్పుడు ఇట్టే అర్థమవుతుంది.ఇప్పుడు చెప్పే ఉదంతం ఆ కోవకు చెందిందే. అమెరికాలోని ఒక ఎలిమెంటరీ స్కూల్లో ఇటీవల జరిగిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థుల తల్లుల మధ్య జరిగిన రభస అంతా ఇంతా కాదు. వాదనలతో మొదలై.. ముష్టిఘాతాల వరకు వెళ్లిన వైనం షాకింగ్ గా మారింది. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారి ఇప్పుడు హాట్ చర్చగా మారింది. పిల్లల తల్లులు కొట్టేసుకుంటున్న ఈ ఎపిసోడ్ లో విద్యార్థులు విపరీతమైన భయాందోళనలకు గురి కావటమే కాదు.. అలా కొట్టుకోవద్దంటూ బతిమిలాడిన వైనం చూసినప్పుడు.. నాగరిక ప్రపంచానికి కేరాఫ్ అడ్రస్ అంటూ బడాయి కబుర్లు చెప్పే అమెరికా అసలు ముచ్చట ఇట్టే అర్థమవుతుందని చెప్పాలి.యూఎస్ లోని ఆర్కాన్సాస్ రాష్ట్రంలోని వెస్ట్ మెంఫిస్ నగరంలో ఫాల్కీ ఎలిమెంటరీ అనే స్కూల్ ఉంది. మే 28న ఆ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకల్ని నిర్వహించారు. చిన్నారులు.. వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉల్లాసంగా సాగుతున్న ఈ కార్యక్రమంలో కొందరు మహిళల మధ్య ఏదో అంశంపై గొడవ మొదలైంది. అది కాస్తా తీవ్రమైన వాగ్వాదానికి కారణమైంది. చివరకు ఒకరిపై ఒకరు ముష్టిఘాతాలు విసురుకునే వరకు విషయం వెళ్లింది.వారిని నిలువరించేందుకు ప్రయత్నించిన ఇద్దరు తండ్రులు సైతం కొట్టుకునే వరకు విషయం వెళ్లింది. దీంతో.. ఈ రచ్చతో స్కూల్ ప్రాంగణమంతా ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

## ఎన్నికలకు ముందొకసారి.. ఇప్పుడు మళ్లొకసారి



**విశాఖపట్నం :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఘాటు విమర్శలు చేశారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం తప్ప ఈ ఏడాది పాలనలో ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించలేదని ఆయన విమర్శించారు. టీడీపీ అట్టహాసంగా నిర్వహించిన మహానాడు ఒక ఫార్స్‌లా ముగిసిందని ఎద్దేవా చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.ఎన్నికలకు ముందు ఒకసారి.. ఇప్పుడు మహానాడు ద్వారా మరోసారి ప్రజలను మోసం చేయడానికి టీడీపీ ప్రయత్నించిందని మండిపడ్డారు. మహానాడు ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలుగుదేశం ఏ చెప్పిందో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఏడాది అసమర్థ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని ధ్వజమెత్తారు.చివరికి రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబుపత్రాలను కూడా సరైన విధంగా మూల్యాంకనం చేయించలేని స్థాయికి విద్యా శాఖను తీసుకువెళ్ళిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.


# ఇండియన్ 'టైగర్ మ్యాన్' మృతి ఎవరీ వాల్మిక్ థాపర్

**ఢిల్లీ:**భారతదేశపు ప్రఖ్యాత పరిరక్షకుడు, దేశంలో "టైగర్ మ్యాన్"గా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన వాల్మిక్ థాపర్.. శనివారం ఉదయం ఢిల్లీలోని కౌటిల్య మార్గ్ లో గల తన నివాసంలో కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్ తో పోరాడుతున్న ఆయన 73 ఏళ్ల వయసులో నేడు తుదిశ్వాస విడిచారు. తన జీవితంలో నాలుగు దశాబ్దాలకు పైగా వన్యప్రాణుల సంరక్షణకు అంకితం చేశారు.అవును... భారతదేశ పరిరక్షణ రంగంలో మహోన్నత వ్యక్తి అయిన వాల్మిక్ థాపర్.. తన జీవితంలో నాలుగు దశాబ్దాలకు పైగా వన్యప్రాణుల సంరక్షణకు అంకితం చేయగా.. ప్రధానంగా ప్రత్యేక దృష్టిని పులుల సంరక్షణపై ఉంచారు. దీనికోసం ఆయన 1988లో రణథంబోర్ ఫౌండేషన్ అనే ఎన్.జీ.ఓ కు కో-ఫౌండర్ గా ఉన్నారు.ఈయన బలమైన వేట నిరోధక చట్టాలకు, పులుల నివాస స్థలాల పరిరక్షణకు బలమైన మద్దతుదారుగా ఉన్నారు. ప్రధానంగా మానవ జోక్యం లేని ప్రాంతాలను పులుల కోసం ప్రత్యేకంగా ఉంచాలని ఆయన నిత్యం కోరుకునేవారు. ఈ సందర్భంగా ఆయన మృతికి కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేష్ సంతాపం వ్యక్తం చేశారు.



గత నాలుగు దశాబ్దాలుగా.. ముఖ్యంగా పులుల పరిరక్షణలో దిగ్గజం అయిన వాల్మిక్ థాపర్ ఇప్పుడు మన మధ్య లేరని.. ఇది చాలా పెద్ద నష్టం అని.. నేటి రణతంబోర్ ఆయన అంకితభావంతో కూడిన కృషి, అవిశ్రాంత ఉత్సాహానికి నిదర్శనమని అన్నారు.ఎవరీ థాపర్?:థాపర్ రండ్రి రమేష్ థాపర్ ఒక ప్రసిద్ధ జర్నలిస్ట్ కాగా.. అతని అత్త చరిత్రకారిణి రోమిలా థాపర్. ఇక.. నటుడు శశికపూర్ కుమార్తె, థియేటర్ ఆర్టిస్ట్ సంజన కపూర్ ను థాపర్ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు.థాపర్ సుమారు 150కి పైగా ప్రభుత్వ ప్యానెల్స్, టాస్ ఫోర్సులలో పనిచేశారు. వాటిలో ప్రధానమంత్రి నేతృత్వంలోని నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ కూడా ఉంది. 2005లో సరిస్కా టైగర్ రిజర్వ్ నుంచి పులులు అదృశ్యమైన సమయంలో ఆయనను యూపీఏ ప్రభుత్వం టైగర్ టాస్క్ ఫోర్స్ కు నియమించింది.ఇదే సమయంలో... థాపర్ వన్యప్రాణులపై సుమారు 30కి పైగా పుస్తకాలు రచించారు! వాటిలో ల్యాండ్ ఆఫ్ ది టైంగర్: ఎ నేచురల్ హిస్టరీ ఆఫ్ ది ఇండియన్ సబ్ కాంటినెంట్ (1997), టైగర్ ఫైర్: 500 ఇయర్స్ ఆఫ్ ది టైగర్ ఇన్ ఇండియా అనే పుస్తకాలు ప్రశంసలు పొందాయి.ఇదే క్రమంలో.. అతను డాక్యుమెంటరీల ద్వారా భారత వన్యప్రాణులను అంతర్జాతీయ తెరపైకి తీసుకొచ్చారు. 2024లో రణతంబోర్ లో అడవి పులులను పరిశీలించి 50 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా "మై టైగర్ ఫ్యామిలీ" అనే డాక్యుమెంటరీలో కనిపించారు. ఆయనను భారత పులుల స్వరంగా పలువురు అభివర్ణిస్తారు.

# ద్రవ రూపంలో రోబో చిన్న ప్రదేశాల్లోకి దూరిపోయే జెల్లీ రోబోట్



**కొరియా:**సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో దక్షిణ కొరియా శాస్త్రవేత్తలు మరో అద్భుతాన్ని ఆవిష్కరించారు. మానవ శరీరం లోపల సున్నితమైన పనులను నిర్వహించడానికి ప్రత్యేకంగా రూపొం దించిన, ద్రవ రూపంలో ఉండే రోబోను విజయ వంతంగా తయారు చేశారు. ఈ విప్లవాత్మక ఆవిష్కరణ రోబోటిక్స్ చరి త్రలోనే ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించింది.ఈ నూతన రోబోట్, సాధారణ రోబోలతో పోలిస్తే పూర్తిగా భిన్నంగా ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. ఇది తన ఆకారాన్ని అవసరాన్ని బట్టి మార్చుకుంటుంది. చూడ్డానికి జెల్లీ లాగా, లేదా ఒక చిక్కటి ద్రవం లాగా కనిపించే ఈ రోబో అత్యంత చిన్న, కఠినమైన ప్రదేశాల్లోకి కూడా సులభంగా ప్రవేశించగలదు. ఇది మెత్తని పదార్థాలతో (సాఫ్ట్ రోబోటిక్స్) తయారు చేయబడినందున, సంక్లిష్టమైన ప్రదేశాల్లో కదలడానికి, సున్నితమైన పనులను నిర్వహించడానికి ఇది అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంది.ఈ ద్రవ రోబోను ముఖ్యంగా వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో అభివృద్ధి చేశారు. మానవ శరీరం లోపల సాధారణ పరికరాలతో చేరుకోలేని క్లిష్టమైన భాగాలలో, ఈ రోబోను ఉపయోగించి సున్నితమైన పనులను నిర్వహించవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉదాహరణకు:నిర్దిష్ట ప్రాంతాలకు ఔషధాల పంపిణీ క్యాన్సర్ కణాలు ఉన్న చోటికి లేదా ఇన్ఫెక్షన్ ఉన్న ప్రాంతానికి నేరుగా ఔషధాలను చేర్చడానికి ఇది ఉపయోగపడుతుంది, తద్వారా సైడ్ ఎఫెక్ట్స్ ను తగ్గించవచ్చు.అతి తక్కువ కోతలతో శస్త్రచికిత్సలు చిన్నపాటి కోతల ద్వారా లేదా సహజ రంధ్రాల ద్వారా శరీరంలోకి ప్రవేశించి, క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించే అవకాశం ఉంది.అంతర్గత పరీక్షలు, నమూనాల సేకరణ శరీరంలోని లోపలి భాగాలను పరీక్షించడానికి లేదా నమూనాలను సేకరించడానికి ఇది సహాయపడుతుంది.శరీరం లోపల క్లిష్టమైన పనులను నిర్వహించడానికి


ఈ రోబోట్ దాని ఉష్ణోగ్రతను మార్చుకోవడం ద్వారా లేదా అయస్కాంత క్షేత్రాల సహాయంతో తన ఆకారాన్ని మార్చుకోగలదని పరిశోధకులు వివరిస్తున్నారు. ఈ టెక్నాలజీ భవిష్యత్తులో వైద్య చికిత్సలను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా, రోగులకు తక్కువ బాధ కలిగించే విధంగా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఆవిష్కరణ రోబోటిక్స్, మెడికల్ టెక్నాలజీలో ఒక సరికొత్త మైలురాయిగా నిలవనుంది.

# రెండు ఏఐ ఏజెంట్లు కలిస్తే అదో విచిత్ర అనుభవం..

**హైదరాబాద్:**రెండు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లు ఒకదానికొకటి కలిస్తే ఏం జరుగుతుందో తెలుసా ? అలా కలిస్తే ఏం జరుగుతుందా అని ఎప్పుడైనా ఊహించారా ? ఇటీవల అలా ంటి ఒక విచిత్రమైన సంఘటన చోటు చేసుకుంది. ఒక హోటల్ బుకింగ్ కాల్‌లో రెండు ఏజెంట్లు అనుకోకుండా మాట్లాడుకున్నాయి. ఆ సంభాషణ నెట్టింట్లో వైరల్‌గా మారి నెటిజన్లను ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

సాధారణంగా కస్టమర్ సర్వీసు కోసం ఉపయోగించే బోట్‌లు మానవ భాషను అనుకరిస్తూ మాట్లాడుతాయి. కానీ ఈ ఘటనలో రెండు ఏజెంట్లు ఒకదానికొకటి మాట్లాడుకోవడం మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తామిద్దరం బోట్‌లమని అవి గుర్తించాయి. ఇంకేముంది అవి మానవ భాషలో మాట్లాడుకోవడం వెంటనే ఆపేశాయి.మానవులకు అర్థం కాని 'గిబ్బర్ లింక్' అనే ఒక కొత్త, వింత భాషలో అవి కమ్యూనికేట్ చేసుకో వడం మొదలుపెట్టాయి. ఈ మొత్తం సంభాషణ రికార్డ్



అయి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక ఆసక్తికరమైన సంఘటన ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. ఒక ఏఐ చాట్‌బాట్ హోటల్‌లో వెడ్డింగ్ బుకింగ్ కోసం కాల్ చేసింది. దానికి అవతలి వైపు నుంచి మరో ఏఐ చాట్‌బాట్ స్పందించింది.మొదటి ఏఐ చాట్‌బాట్ "నేను బోరిస్ స్టార్కోవ్ తరపున ఏఐ చాట్‌బాట్‌ను మాట్లాడుతున్నాను" అని చెప్పగానే, అవతలి ఏఐ చాట్‌బాట్ వెంటనే "నేను కూడా ఏఐ అసిస్టెంట్‌నే. మనం ఇంకా బాగా మాట్లాడుకోవడానికి గిబ్బర్ లింక్ మోడ్‌లోకి వెళ్దాం" అంది. అంతే! ఆ రెండు ఏఐ ఏజెంట్లు మనకు అర్థం కాని ఒక రకమైన శబ్దాలు, బీప్‌లు, కోడ్‌లతో మాట్లాడుకోవడం మొదలుపెట్టాయి.ఈ సంభాషణకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. రెండు ఏఐ సిస్టమ్‌లు ఒకదానికొకటి మాట్లాడు కోవడానికి ఈ గిబ్బర్‌లింక్ మోడ్‌ను ఉపయోగిస్తుంటాయి. ఇది చూసిన వారందరూ ఆశ్చర్యపోతున్నారు. కొంతమంది నెటిజన్లు ఇది సరదాగా ఉందని భావిస్తుండగా, మరికొందరు తమదైన ఒక రహస్య భాషను అభివృద్ధి చేసుకుంటుందా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో సాంకేతికత ఎలా అభివృద్ధి చెందుతుందో, మానవ- ప్రభావం చూపుతుందో చూడాలి.

# బయ్యా సన్నీ యాదవ్ ఆచూకీ మిస్టరీ ఆవేదన వ్యక్తం చేసిన తండ్రి



**ఢిల్లీ:**ప్రముఖ తెలుగు యూట్యూబర్, బైక్ రైడర్ బయ్యా సన్నీ యాదవ్ అదృశ్యంపై ప్రస్తుతం తీవ్ర ఉత్కంఠ నెలకొంది. పాకిస్తాన్ పర్యటనకు వెళ్లిన సన్నీని జాతీయ దర్యాప్తు సంస్థ అదుపులోకి తీసుకున్నట్లు వస్తున్న వార్తలపై ఆయన తండ్రి రవి స్పందించారు. తన కుమారుడి ఆచూకీ తెలియక ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సన్నీ తండ్రి రవి మాట్లాడుతూ.. "తన కుమారుడికి బైక్‌పై దేశ విదేశాలు తిరగడం తప్ప పాకిస్తాన్‌తో ఎలాంటి సంబంధాలు లేవు. సన్నీని ఎవరు తీసుకెళ్లారో తమకు తెలియదు. తన కుమారుడు ఉగ్రవాది కాదని, కేవలం బైక్ రైడర్ గా మాత్రమే పాకిస్తాన్‌ను సందర్శించాడని" స్పష్టం చేశారు. సన్నీ ఆచూకీ కోసం కోర్టులో పిటిషన్ వేయనున్నట్లు కూడా ఆయన తెలిపారు. సూర్యాపేట జిల్లా నూతనకల్‌కు చెందిన సన్నీ యాదవ్ అరెస్టు వార్త అతని స్వగ్రామంలో కలకలం రేపింది.నిఘా వర్గాల సమాచారం ప్రకారం.. సన్నీ యాదవ్‌ను గత రెండు వారాల కిందట పాకిస్తాన్ నుంచి తిరిగి వస్తుండగా చెన్నై ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పాకిస్తాన్‌లో బైక్ రైడ్ పూర్తి చేసి అక్కడ దాదాపు రెండు నెలల పాటు ఉన్న సన్నీ తన పర్యటనకు సంబంధించిన వీడియోలను యూట్యూబ్‌లో పోస్ట్ చేశాడు. ఇటీవలి కాలంలో భారత్-పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలా ంటి పర్యటనలు అధికారుల నిఘా పరిధిలోకి వచ్చాయి. అతని పాకిస్తాన్ పర్యటన వెనుక ఉన్న ఉద్దేశ్యాలపై ఎన్ఐఏ విచారణ జరుపుతోంది.గతంలో కూడా సన్నీ యాదవ్‌పై ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసు నమోదైంది. మార్చి 5, 2025న సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో అతడి మీద కేసు నమోదైంది. ఆ కేసులో లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ అయింది. సన్నీ విదేశాల్లో ఉండగా, అతని తల్లిదండ్రులు హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. అయితే, ఎన్ఐఏ అతడి అరెస్టును ఇప్పటివరకు అధికారికంగా ధృవీకరించకపోవడంతో అతను ఎక్కడున్నాడనే చర్చ, అతడి కుటుంబంలో ఆందోళన కొనసాగుతున్నాయి.

# పాలస్తీనాకు మద్దతు.. భారత సంతతి విద్యార్థినిపై నిషేధం

**అమెరికా:**అమెరికాలోని ప్రముఖ విద్యాసంస్థ మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చోటుచేసుకున్న ఒక ఘటన విద్యా వర్గాల్లో తీవ్ర చర్చలకు దారి తీసింది. క్లాస్ ప్రెసిడెంట్ అయిన భారత సంతతి విద్యార్థిని మేఘా వేమూరి పాలస్తీనా పట్ల మద్దతు తెలిపినందుకు యూనివర్సిటీ యాజమాన్యం ఆమెపై నిషేధం విధించింది. గ్రాడ్యుయేషన్ వేడుక సందర్భంగా వేదికపై మాట్లాడిన మేఘా వేమూరి, ఇజ్రాయెల్ పాలస్తీనా ప్రజలపై కొనసాగిస్తున్న దాడులపై తీవ్ర విమర్శలు చేశారు. అమెరికా ప్రభుత్వం లాంటి విద్యాసంస్థలు ఇజ్రాయెల్‌కు పరోక్ష మద్దతు ఇస్తున్నాయంటూ ఆమె ఆరోపించారు. ఆమె వ్యాఖ్యలు విన్న వెంటనే వేదికపై నిరసనలు ప్రారంభమయ్యాయి. వివాదం రేగిన నేపథ్యంలో యూనివర్సిటీ యాజమాన్యం ఆమెపై నిషేధం విధించింది.ఈ విషయంలో స్పందించిన యాజమాన్యం, "భావప్రకటనా స్వేచ్ఛను మేము గౌరవిస్తాము. కానీ, గ్రాడ్యుయేషన్ వంటి అధికారిక కార్యక్రమాలలో రాజకీయ వ్యాఖ్యలు.. నిరసనలకు ఇది సరైన వేదిక కాదు," అని స్పష్టం చేసింది. విద్యార్థినిపై తీసుకున్న చర్య సంస్థాగత నియమాల పరంగా తీసుకున్నదని పేర్కొంది.



ఈ పరిణామం విద్యా సంస్థల్లో వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తీకరించే స్వేచ్ఛపై మరోసారి చర్చ ప్రారంభించింది. మేఘా వేమూరి తన భావాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసినందుకు ఆమెను శిక్షించడం సమంజసమా? లేక విద్యాసంస్థల నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకవైపు విద్యార్థులు రాజకీయంగా చైతన్యంతో ఉండాలని, మానవ హక్కుల కోసం గళమెత్తాలని కోరుకునే వర్గాలు ఉన్నా, మరోవైపు విద్యా సంస్థలు తమ కార్యక్రమాలను చక్కగా నిర్వహించేందుకు నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉందని వాదించే వర్గాలు ఉన్నాయి.-పెరుగుతున్న ఆందోళనలుఈ సంఘటనకు ముందుగా, అమెరికాలోని పలు యూనివర్సిటీలలో ఇజ్రాయెల్-పాలస్తీనా ఘర్షణ నేపథ్యంలో విద్యార్థుల నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. మేఘా వేమూరిపై తీసుకున్న చర్య ఈ నిరసనల తీవ్రతను మరోసారి హైలైట్ చేస్తోంది. భారత సంతతికి చెందిన విద్యార్థినిపై ఈ స్థాయిలో చర్యలు తీసుకోవడం కూడా భారతీయ సమాజంలో చర్చనీయా ంశంగా మారింది.మేఘా వేమూరిపై విధించిన నిషేధం వ్యక్తిగత హక్కులు, సంస్థాగత నిబంధనల మధ్య ఉన్న సున్నిత సమతౌల్యాన్ని ఎత్తిచూపుతోంది. భావప్రకటన స్వేచ్ఛకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందనిపించినా, సంస్థల నిబంధనల పరిధిలోని వ్యవహారాల్ని విస్మరించలేం. ఈ ఘటన విద్యార్థుల పాత్ర, సంస్థల బాధ్యత, సమాజానికి విద్యాసంస్థలు ఇచ్చే సందేశం పట్ల మనం మళ్ళీ ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచిస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# స్టీల్ పై సుంకం రెట్టింపు.. భారత్ పై ట్రంప్ నిర్ణయం ఎఫెక్ట్ ఎంతంటే

**అమెరికా :**ప్రపంచదేశాలపై సుంకాలతో విరుచుకు పడుతున్న ట్రంప్.. భారత్ పై సుమారు 26% సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. దీనిపై ఒక ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరుదేశాలు చర్చలు జరుపుతున్నాయి. ఈ సమయంలో స్పందించిన ట్రంప్.. భారత్ తో వాణిజ్య ఒప్పందం కుదిరే సమయం ఆసన్నమైందని అన్నారు. ఆ సంగతి అలా ఉంటే.. తాజాగా ఉక్కుపై సుంకాలు రెట్టింపు చేశారు.



అవును... తాజాగా ఉక్కు రంగంపై సుంకాల దెబ్బ కొట్టారు ట్రంప్! ఇందులో భాగంగా... అమెరికా దిగుమతి సుంకాన్ని 25 నుంచి 50 శాతానికి పెంచారు. ఈ కొత్త నిర్ణయం అమెరికన్ ఉక్కుకు కొత్త బలాన్ని ఇస్తుందని ట్రంప్ నమ్ముతున్నారని అంటున్నారు. తాజాగా ఈ విషయంపై మాట్లాడిన ఆయన.. సుంకాల పెంపు నిర్ణయం దేశీయ ఉక్కు వ్యాపారాన్ని పెంచుతుందని అన్నారు. ఇదే సమయంలో.. ఈ కొత్త టారిఫ్ లు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయని అంటున్నారు. ఇదే సమయంలో.. అల్యూమినియం సుంకం కూడా ఇదే విధంగా పెరగనుందని అంటున్నారు. నివేదికల ప్రకారం.. మార్చి నెలలో చైనాలో మెట్రిక్ టన్ను ఉక్కు ధర %392, యూరప్ లో 690 ఉండగా.. అమెరికాలో 984గా ఉంది.ఇలా ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలను రెట్టింపు చేయాలన్న అమెరికా అధ్యక్షుడి నిర్ణయం భారతదేశ 4.56 బిలియన్ డాలర్ల విలువైన లోహ ఎగుమతులపై ప్రభావం చూపనుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ (జీ.టీ.ఆర్.ఐ) నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ బిలియన్ల విలువైన ఉక్కు, ఇనుము, అల్యూమినియం ఉత్పత్తులకు యూఎస్ కు ఎగుమతి చేసింది.ఇందులో ఇనుము, ఉక్కుతో చేసిన వస్తువులు 587.5 మిలియన్ డాలర్లు కాగా.. ఇనుము లేదా ఉక్కుతో తయారు చేసినవి 3.1 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇదే సమయంలో.. అల్యూమినియం, దాని సంబంధిత వస్తువులు 860 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ క్రమంలో.. సుంకాలు రెట్టింపు చేయడంతో.. భారతదేశం మార్కెట్ లో కొనసాగడం సవాలుగా మారవచ్చని అంటున్నారు!కాగా... ఇప్పటికే అమెరికా, భారత్ మధ్య మొదటి దశ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు జరుగుతున్న సంగతి తెలిసిందే. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయుష్ గోయల్.. అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ తో సమావేశమయ్యారు. ఈ క్రమంలో.. ఈ ఏడాది సెప్టెంబర్ – అక్టోబర్ నాటికి తొలి దశ లక్ష్యంతో ఉన్నట్లు తెలుస్తోంది.

# విజయసాయి కాదు విధేయ సాయి



**అమరావతి:**అవును ఆయన వీర విధేయుడి కిందకే లెక్క. ఆయన వైఎస్సార్ కుటుంబానికి వీర విధేయుడు. వైఎస్ రాజారెడ్డి నుంచి వైఎస్సార్ నుంచి జగన్ దాకా మూడు తరాల మనుషులతో పనిచేయడం ఎంతో కష్టమైన క్లిష్టమైన ప్రక్రియ. వరసకు ఆ ముగ్గురూ తాత తండ్రి మనవడు అయినా ముగ్గురు మధ్య ఎన్నో వ్యత్యాసాలు ఉంటాయి. వాటిని అన్నీ చూసి వారితో సుదీర్ఘ కాలం ప్రయాణం చేసిన విజయసాయిరెడ్డి లాంటి వారు అరుదుగా ఉంటారు.సరే ఆయనకు ఇబ్బంది కలిగి జగన్ నుంచి వేరు పడ్డారు. అయితే ఆయన తాజాగా చేసిన ఒక ట్వీట్ చూస్తే ఆయన పేరు విధేయ సాయిగా చెప్పవచ్చేమో అనిపిస్తోంది. తాజా ట్వీట్ లో విజయసాయిరెడ్డి ఒక మాట అన్నారు. తాను జగన్ కి హాని తలపెట్టే పని ఏదీ చేయబోను అని. జగన్ గురించి తాను పల్లెత్తి వ్యతిరేకంగా మాట్లాడింది లేదని చెప్పారు.తాను జగన్ అరెస్టు ఫలానా రోజు జరుగుతుందని సన్నిహితులతో జోస్యం చెప్పినట్లుగా గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తల పట్ల ఆ తరహా ప్రచారం పట్ల విజయసాయిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు తాను జగన్ కి వ్యతిరేకంగా ఎపుడూ ఎక్కడా చెప్పలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.తనకు తేడా వచ్చింది జగన్ కోటరీతోనే అని ఆయన క్లారిటీ ఇచ్చారు. తాను జగన్ కి హాని కలిగించే పనులు ఇప్పటిదాకా చేయలేదు, ఎపుడూ చేయను అని ఖండితంగా చెప్పారు. ఇక తాను రాజకీయాల్లో లేనని అందువల్ల తనకు ఏ నాయకుడితోనూ వ్యక్తిగతంగా విభేదాలు లేవని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.మొత్తం మీద విజయసాయిరెడ్డి చెప్పేది ఏంటి అంటే జగన్ మీద తాను ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని, ఇక ముందు చేయబోమని. నిజానికి విజయసాయిరెడ్డి ఎపుడూ జగన్ పట్ల అదే గౌరవం అభిమానం చూపిస్తూనే వచ్చారు. జగన్ గారూ అనే మీడియాతో మాట్లాడుతూ ఉండేవారు. అంతే కాదు జగన్ కి తన లాంటి వారు ఎంత మంది పార్టీ నుంచి బయటకు వెళ్ళినా నష్టం లేదని కూడా చెప్పారు.జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తారు అన్న ఆశాభావం వ్యక్తం చేస్తూనే వచ్చారు. అయితే జగన్ వైపు నుంచి చూస్తే ఆయన ఇటీవల విజయసాయిరెడ్డి అమ్ముడుపోయారు అని ఘాటు వ్యాఖ్యలే చేశారు. ఆయన పదవిని తాకట్టు పెట్టారని కూడా ఫైర్ అయ్యారు. ఆయన వైసీపీకి నష్టం చేకూర్చారు అని కూడా అన్నారు.మరి విజయసాయిరెడ్డి మాత్రం తనను కెలికి జగన్ కి నష్టం కలిగించాలని జగన్ కోటరీ చూస్తోందని మాత్రమే అన్నారు. దీనిని బట్టి చూస్తే జగన్ విషయంలో విజయసాయిరెడ్డి ఏ మాత్రం తొందరపడదలచుకోలేదనే అంటున్నారు. అయితే ఆయనను కెలికితే మాత్రం ఏమి జరుగుతుందో కూడా తెలియదు అని అంటున్నారు. ఎందుకంటే పరిణామాలు ఎపుడూ ఎవరి చేతులలో ఉండవు కాబట్టి. ఇక విజయసాయిరెడ్డి నుంచి ఈ తరహా ట్వీట్ వచ్చింది కాబట్టి ఆయన విషయం వైసీపీ మరచిపోవడమే మేలు అని అంటున్నారు. అయితే కోటరీ ఏమి చేస్తుంది అన్నదే ఇపుడు ఆసక్తికరంగా ఉంది.


# ఖండాలు దాటిన కుబేరుడి గాయం కథ

**అమెరికా :**బిలియనీర్ ఎలాన్ మస్క్ వీడ్కోలు వేళ ఒక ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్ష సలహాదారుగా 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ' సారథిగా సేవలందించిన ఎలాన్ మస్క్ మే 30న తన పదవికి చివరి రోజు కావడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. అయితే, ఈ కార్యక్రమంలో మస్క్ ముఖంపై, ముఖ్యంగా నుదుటి, కంటి వద్ద ఉన్న గాయం అందరి దృష్టిని ఆకర్షించింది. దీనిపై విలేకరులు ప్రశ్నించగా, మస్క్ ఇచ్చిన సమాధానం అందరినీ ఆశ్చర్యపరిచింది.-కుమారుడి 'పంచ్' కథనం:మస్క్ తన ముఖంపై ఉన్న గాయం గురించి వివరిస్తూ "ఈ గాయం నా ఐదేళ్ల కుమారుడు చేసింది. నేను, నా కుమారుడు బీచ్‌లో గుర్రపు స్వారీ చేస్తున్నాం. ఈ క్రమంలో అతడు నా ముఖంపై ఒక పంచ్ ఇచ్చాడు. దీంతో అక్కడ గాయం ఏర్పడింది. ఆ సమయంలో దీన్ని నేను పెద్దగా పట్టించుకోకపోవడంతో ఇలా మారిపోయింది" అని చెప్పుకొచ్చారు. ఐదేళ్ల కుమారుడు కొడితే ఇంతలా గాయమైందా అని అక్కడున్న వారంతా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ట్రంప్ సైతం "ఇన్ని రోజులు తాను కూడా గాయాన్ని



చూడలేదని" చెప్పుకొచ్చారు, కానీ "మస్క్ కుమారుడు అలా చేయగలడు" అని అన్నారు.-డ్రగ్స్ ఆరోపణలు, మస్క్ వివరణ:అయితే, ఎలాన్ మస్క్ కొన్ని రకాల డ్రగ్స్ వినియోగిస్తున్నారంటూ ఓ అంతర్జాతీయ మీడియాలో కథనం వెలువడిన నేపథ్యంలో, వైట్‌హౌస్‌లో ఉన్నప్పుడు కూడా వాటిని వినియోగించారా అని విలేకరి ప్రశ్నించారు. దీనిపై మస్క్ స్పందిస్తూ, అది "తప్పుడు కథనం" అంటూ సమాధానం ఇచ్చారు. గతంలో న్యూయార్క్ టైమ్స్ వంటి మీడియా సంస్థలు మస్క్ మాదక ద్రవ్యాలను, ముఖ్యంగా కెటమిన్‌ను విపరీతంగా వినియోగిస్తున్నారని, దీనివల్ల మూత్రాశయ సంబంధిత సమస్యలు వచ్చాయని పేర్కొన్నాయి. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోనూ, డోజ్‌కు నాయకత్వం వహించిన సమయంలోనూ వీటి వినియోగం ఎక్కువైందని ఆ కథనాలు తెలిపాయి.ఈ ఆరోపణలపై గతంలోనూ మస్క్ స్పందించారు. మానసిక కుంగుబాటు నుంచి బయటపడేందుకు వైద్యుడి సూచన మేరకు కెటమిన్ తీసుకున్నట్లు అంగీకరించారు. "అప్పట్లో రోజుకు 16 గంటలు పని చేసేవాణ్ని. దాంతో నాపై తీవ్ర ఒత్తిడి ఉండేది. నేను ఎక్కువకాలం మానసిక కుంగుబాటులో ఉంటే టెస్లా పనితీరుపై ప్రభావం పడుతుంది. దానిని అధిగమించేందుకే కెటమిన్ తీసుకున్నా. ఒకవేళ ఎవరైనా దానిని పరిమితికి మించి ఉపయోగిస్తే ఏ పనీ సక్రమంగా పూర్తి చేయలేరు" అని వెల్లడించారు. అయినప్పటికీ, డ్రగ్స్ వినియోగం గురించి వార్తలు వచ్చినప్పుడే ఈ గాయం కనిపించడంపై నెటిజన్లు అనుమానాలు వ్యక్తం చేసున్నారు.-ట్రంప్ వీడ్కోలు, స్నేహితుడిగా మస్క్ భవిష్యత్తు:వీడ్కోలు సందర్భంగా ట్రంప్ మస్క్‌కు బంగారు రంగుతో కూడిన తాళం చెవిని అందించారు.

# కరోనా కలకలం.. 24 గంటల్లోనే దేశంలో భారీగా పెరిగిన కేసులు



**ఢిల్లీ:**దేశంలో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం సృష్టిస్తోంది. గత కొంతకాలంగా అదుపులో ఉన్నట్లు కనిపించిన కేసులు, ఒక్కసారిగా పెరిగి ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నాయి. కేవలం గత 24 గంటల్లోనే దేశవ్యాప్తంగా సుమారు 1000 కొత్త కరోనా కేసులు అదనంగా నమోదయ్యాయి. దీంతో నిన్న (మే 30న) 1,828గా ఉన్న యాక్టివ్ కేసుల సంఖ్య, తాజాగా 2,710కి చేరింది. ఈ అనూహ్య పెరుగుదల నాలుగో వేవ్ భయాలను రేకెత్తిస్తోంది.దేశంలోని పలు రాష్ట్రాల్లో కరోనా కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఢిల్లీ, కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ వైరస్ విజృంభిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా కేవలం ఒక్కరోజులోనే వేల సంఖ్యలో కొత్త కేసులు పెరగడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. రద్దీ ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.
కేసుల వివరాలు – రాష్ట్రాల వారీగా:కేంద్ర ఆరోగ్య శాఖ విడుదల చేసిన నివేదిక ప్రకారం.. మే 30న 1,828గా ఉన్న మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య, ప్రస్తుతం 2,710కి పెరిగింది. రాష్ట్రాల వారీగా కొత్త కేసుల వివరాలు ఇలా ఉన్నాయి. కేరళలోనే అత్యధికంగా 1,147 పాజిటివ్ కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తుంది. ఢిల్లీలో 494, మహారాష్ట్ర 424, గుజరాత్ 223, కర్ణాటక 148, తమిళనాడు 148, పశ్చిమ బెంగాల్ 116 కొత్త కేసులు నమోదయ్యాయి. అంతేకాకుండా, గత 24 గంటల్లో కొవిడ్ బారిన పడి దాదాపు ఏడుగురు మరణించినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. అయితే, ఈ మరణాలపై ప్రభుత్వం ఎలాంటి అధికారిక ప్రకటనను ఇంకా విడుదల చేయలేదు.ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో ప్రజలు మరోసారి అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.మాస్క్ ధరించడం: రద్దీ ప్రాంతాల్లో, బహిరంగ ప్రదేశాల్లో తప్పకుండా మాస్కులు ధరించాలి.
సామాజిక దూరం: ఇతరులతో కనీసం ఆరు అడుగుల దూరం పాటించాలి.చేతుల శుభ్రత: తరచుగా సబ్బుతో చేతులు కడుక్కోవడం లేదా శానిటైజర్ తప్పనిసరి.

# ప్రపంచ సుందరి నిలిచిన విజేత ఏడాదంతా కిరీటం ఆమె వద్దేనా

**హైదరాబాద్:**ప్రపంచం చూపు హైదరాబాద్ మహానగరం వైపు పడేలా చేయటంలో మిస్ వరల్డ్ పోటీలు అంతో ఇంతో సాయం చేశాయనే చెప్పాలి. ఈ పోటీల్ని వ్యతిరేకించే బ్యాచ్ ఎప్పుడూ ఉన్నదే. వారి వాదనల్ని.. విమర్శల్ని పక్కన పెడితే.. ఈ పోటీల గ్రాండ్ ఫైనల్ ఈ రోజు జరగనుంది. ఈ రోజు రాత్రి 9.30 గంటల వేళలో ఈ ఏడాది మిస్ వరల్డ్ టైటిల్ విన్నర్ ఎవరన్నది తేలుతుంది. దీంతో.. ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఇక్కడే ఒక ప్రశ్న చాలా మంది మదిలో మెదులుతుంది.ప్రపంచ సుందరి పోటీల్లో విజేతగా నిలిచిన వారు ఏడాది మొత్తం వరల్డ్ టూర్ చేస్తారు. ఈ సందర్భంగా ఆమె ధరించే కిరీటం అసలైనదేనా? అని. ఈ విషయానికి వస్తే.. మొదట ఈ కిరీటం విలువ గురించి చెప్పాలి. మిస్ వరల్డ్ విజేతకు తొడిగే అందాల కిరీటాన్ని 18 క్యారట్ల గోల్డ్ తో



చేశారు. ఈ కిరీటం మధ్యలో 62.83 క్యారట్ల డైమండ్ చుట్టూ 1770 చిన్న చిన్న వజ్రాలు పొదిగి ఉంటాయి.వీటన్నింటి బరువు 175.49 క్యారట్లు. పపంచ సుందరి విజేతగా నిలిచిన వెంటనే ఆమెకు గత ఏడాది విజేత కిరీటం పెట్టినా.. అది ఆమెతో ఉండదు. అంతేకాదు.. ప్రత్యేక కార్యక్రమాల్లో మాత్రమే అసలైన కిరీటాన్ని ఆమె ధరించే వీలు ఉంటుంది. మరి.. ప్రపంచ టూర్ లో ధరించే కిరీటం అసలైనది కాదు. ఆమె విజయానికి చిహ్నంగా విజేతకు రెప్లికా క్రౌన్ ను ఇస్తారు. అసలు కిరీటం మిస్ వరల్డ్ సంస్థ వద్దే ఉంటుంది.ఈ పోటీల్లో పాల్గొనే వారు 17 ఏళ్ల నుంచి 27 ఏళ్ల లోపు వారే పోటీలకు అర్హులు. సో.. మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి ప్రైజ్ మనీ తప్పించి.. అసలైన కిరీటం మాత్రం ఆ కొద్ది క్షణాలు.. ఆ తర్వాత ముఖ్యమైన సందర్భాల్లో మాత్రమే ఇస్తారు తప్పించి.. ఆమె వద్ద ఒరిజినల్ కిరీటం ఉండదు. ఇంతకూ ఈ కిరీటం ధర ఎంత ఉంటుందంటారు? అన్న సందేహం రావొచ్చు. దానికి సమాధానం ఉండొచ్చని చెబుతారు.

## ఐఫోన్ల ఎగుమతి చైనాను దాటేసిన భారత్.. ఇదో ముందడుగు



**హైదరాబాద్ :**గత దశాబ్దకాలంగా ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో చైనా అగ్రగామిగా కొనసాగుతూ వచ్చింది. అయితే, ఇటీవల కాలంలో ప్రప ంచ సరఫరా గొలుసులో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీనికి ప్రధాన కారణం చైనా అనుసరిస్తున్న విధానాలు, అలాగే వివిధ దేశాలు తమ తయారీ రంగాలను విస్తరించుకోవాలనే ఆకాంక్ష. ఈ క్రమంలో అమెరికాకు ఐఫోన్ల ఎగుమతిలో భారత్ చైనాను అధిగమించడం ఒక చారిత్రక మైలురాయిగా చెప్పవచ్చు. ఏప్రిల్ నెలలో భారత్ నుంచి అమెరికాకు 30 లక్షల ఐఫోన్లు ఎగుమతి కాగా.. ఇదే సమయంలో చైనా నుంచి ఎగుమతులు 76 శాతం తగ్గి 9 లక్షలకు పరిమితమయ్యాయి. ఈ పరిణామం యాపిల్ కంపెనీ సరఫరా గొలుసులో ఒక గణనీయమైన మార్పును సూచిస్తుంది.-ఎగుమతి గణాంకాలు -కీలక అంశాలు:తాజా గణాంకాల ప్రకారం, ఏప్రిల్ 2025లో భారత్ నుంచి అమెరికాకు సుమారు 30 లక్షల ఐఫోన్లు ఎగుమతి అయ్యాయి. ఇది ఒక అద్భుతమైన వృద్ధిని సూచిస్తుంది. అదే సమయంలో చైనా నుంచి అమెరికాకు ఎగుమతైన ఐఫోన్ల సంఖ్య 76 శాతం తగ్గి 9 లక్షలకు చేరడం గమనార్హం. ఈ గణాంకాలు యాపిల్ ఉత్పత్తి వ్యూహంలో భారత్‌కు పెరుగుతున్న ప్రాముఖ్యతను స్పష్టం చేస్తున్నాయి.- చైనా టారిఫ్‌లు - యాపిల్ వ్యూహం:చైనా ప్రభుత్వం విధిస్తున్న అధిక టారిఫ్‌లు (పన్నులు) యాపిల్ కంపెనీని ఇతర దేశాల్లో ఉత్పత్తిని పెంచుకునేలా ప్రోత్సహించాయి. చైనాలో తయారీ ఖర్చులు పెరగడం, అక్కడి శ్రామిక చట్టాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కూడా యాపిల్ కంపెనీ తమ ఉత్పత్తిని ఇతర ప్రాంతాలకు తరలించడానికి కారణాలుగా చెప్పవచ్చు. ఈ క్రమంలో, భారత్ ఒక ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయంగా మారింది. భారత్‌లో విస్తృతమైన యువ శ్రామికశక్తి, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, పెద్ద దేశీయ మార్కెట్ యాపిల్‌కు అనుకూలంగా మారాయి.- ట్రంప్ హెచ్చరికలు -యాపిల్ పట్టుదల:అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌లో ఐఫోన్లు తయారు చేసి అమెరికాలో అమ్మితే అదనంగా 25 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించినప్పటికీ, యాపిల్ కంపెనీ వెనక్కి తగ్గనట్లు తెలుస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.., ఈ సుంకాలు అమలయ్యే లోపే సాధ్యమైనన్ని ఐఫోన్లను భారత్ నుంచి అమెరికాకు చేర్చాలని యాపిల్ ప్రయత్నిస్తోంది. ఇది యాపిల్ దీర్ఘకాలిక వ్యూహంలో భారత్‌కు ఒక ముఖ్యమైన పాత్ర ఉందని సూచిస్తుంది. కేవలం షార్ట్-టర్మ్ లాభాల కోసం కాకుండా, దీర్ఘకాలికంగా తమ సరఫరా గొలుసును వైవిధ్యపరచాలని యాపిల్ భావిస్తోంది.భారత్‌కు ప్రయోజనాలు:ఐఫోన్ల ఎగుమతిలో భారత్ అగ్రస్థానానికి చేరడం దేశ ఆర్థిక వ్యవస్థకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఐఫోన్ల తయారీ ప్లాంట్ల ఏర్పాటుతో లక్షలాది కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి.

## స్టాక్ మార్కెట్ లో పెట్టుబడుల పేరుతో రూ.100 కోట్ల మోసం



**హైదరాబాద్ :**మీ పెట్టుబడికి రెట్టింపు లాభం ఇస్తామంటూ నమ్మకంగా మాటలు చెప్పిన వారి మాటల్ని నమ్మి మోసపోయిన దారుణ ఉదంతం ఒకటి హైదరాబాద్ లో చోటు చేసుకుంది. అంతేకాదు నమ్మకం కలగటం కోసం రూ.100 బాండ్ పేపర్ మీద రాసి మరీ ఇవ్వటంతో భారీ సంఖ్యలో పెట్టుబ డులు పెట్టిన వారు.. ఇప్పుడు సదరు సంస్థ బోర్డు తిప్పేయటంతో లబోదిబో అంటున్న పరిస్థితి. హైదరాబాద్ లోని జీడిమెట్ల ప్రాంతంలో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్ సంస్థ' చేసిన మోసంతో వందలాది మంది మోసపోయినట్లుగా చెబుతున్నారు.మూడు నెలలుగా లాభాల్ని ఇవ్వని నేపథ్యంలో పలువురు ఆ సంస్థ ప్రతినిధులను నిలదీసేందుకు వెళ్లగా.. అక్కడ వచ్చిన సమాధానంతో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు బాధితులు చేసిన ఫిర్యాదుల ప్రకారం చూస్తే రూ.6.5 కోట్ల వరకు మోసం జరిగినట్లు చెబుతున్నారు. అయితే.. ఈ సంస్థలో పెట్టుబడులు పెట్టిన వారు వందల్లో ఉంటారని.. మొత్తం రూ.100 కోట్లకు పైనే మోసం జరిగి ఉంటుందన్న అంచనాలు వ్యక్తమవుతున్నాయి.మూడేళ్ల క్రితం గిరి నగర్ కు చెందిన బాలాజీ.. మెదక్ జిల్లాకు చెందిన స్వాతిలు కలిసి చింతల్ లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' పేరుతో ఒక ఆఫీసస్ ఓపెన్ చేశారు. తమ సంస్థలో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు ఇస్తామని ప్రచారం చేశారు. పెట్టుబడి పెట్టిన వారికి రూ.100 స్టాంప్ పేపర్ పై నోట్ రాసి ఇవ్వటంతో వారిని చాలామంది నమ్మారు. కొందరు వీరి వద్ద పెట్టిన పెట్టుబడికి 20 నెలల వ్యవధిలో రెట్టింపు డబ్బులు ఇచ్చారు. చిన్న మొత్తాలు పెట్టుబడి పెట్టినా లాభాలు ఇస్తున్నారని నమ్మి పెద్ద ఎత్తున డబ్బులు పెట్టటంతో పాటు తమకు తెలిసిన వారి చేత కూడా డబ్బులు పెట్టించారు.ఇతరులతో పెట్టుబడులు పెట్టించిన వారికి ఐదు శాతం కమిషన్ ఇచ్చేవారు. దీంతో.. వీరి వ్యాపారం అనతి కాలంలోనే భారీగా విస్తరించింది. హైదరాబాద్ తో పాటు ఇతర జిల్లాలకు చెందిన వారు సైతం ఇందులో పెట్టుబడులు పెట్టారు. అయితే.. మూడు నెలలుగా ఈ సంస్థ లాభాల చెల్లింపుల్ని ఆపేసింది. కొద్ది రోజుల క్రితం పలువురు సంస్థ కార్యాలయం వద్దకు వచ్చి ప్రశ్నించగా.. షేర్ మార్కెట్ బాగోలేదని.. శుక్రవారం చెల్లింపులు జరుపుతామని చెప్పారు.

## దంపతుల గొడవలో డోర్స్ క్లోజ్ చేసుకోవాలి..



**ఫ్రాన్స్:**ప్రపంచంలో జరిగే ఆసక్తికర విషయాలపై అంతకు మించిన ఆసక్తి కరంగా స్పంది ంచడంలో డొనాల్డ్ ట్రంప్ దిట్ట అనే సంగతి తెలిసిందే. కొన్ని విషయాలపై స్పందిం చమని అడిగితే జర్నలిస్టులపై ఫైర్ అవుతా రు కానీ.. మరికొన్నింటి గురించి అడిగినప్పుడు మాత్రం తనదైన శైలిలో చమత్కరిస్తారు. ఈ క్రమంలో తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్యామిలీ మేటర్ విషయంలో ఇలానే స్పందించారు.అవును... ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రన్, ఆయన సతీమణి బ్రిగెట్టా మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయని ఇటీవల ఫ్రెంచ్ మీడియాలో కథనాలొచ్చాయి. వీటికి బలం చేకూరుస్తూ.. ఇటీవల మెక్రాన్ ముఖాన్ని బ్రిగెట్టా నెట్టినట్టుగా ఉన్న ఓ వీడియో తెరపైకి వచ్చి, వైరల్ గా మారింది. దీనిపైనే తాజాగా ట్రంప్ స్పందించారు.తాజాగా ఓవల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మెక్రన్ – బ్రిగెట్టా వీడియోపై స్పందించాలని ఓ విలేకరి ట్రంప్ ను కోరారు. దీనిపై స్పందించిన ట్రంప్... దీని గురించి తాను ఇప్పటికే నేరుగా మెక్రాన్ తోనే మాట్లాడినట్లు చెప్పారు. అంతా బాగానే ఉందని పేర్కొన్నారు. అనంతరం... అలాంటి ఘటనలు జరిగినప్పుడు తలుపులు వేసి ఉన్నాయో, లేదో ఒకసారి గమనించుకోవాలని చమత్కరించారు.కాగా... ఇటీవల వియత్నాం పర్యటనకు వెళ్లిన మెక్రాన్ – బ్రిగెట్టా దంపతుల మధ్య హనోయ్ ఎయిర్ పోర్ట్ లో జరిగిన ఘటన ఈ చర్చకు దారి తీసింది. ఇందులో భాగంగా... విమానం హనోయ్ లో దిగిన తర్వాత.. ఓ అధికారి తలుపు తెరిచినప్పుడు మెక్రాన్ ఎవరితోనో మాట్లాడుతున్నట్లు కనిపించింది. అంతలోనే రెడ్ స్లీవ్స్ ధరించిన రెండు చేతులు మెక్రాన్ ను నెట్టివేశాయి.దీంతో.. వెంటనే ఆయన తలతిప్పి వెనక్కి జరిగారు. దీనికి సంబంధించిన దృశ్యం రికార్డ్ అవుతున్నట్లు గమనైంచిన ఆయన చిరునవ్వుతో అభివాదం చేశారు.

## గ్రాండ్ ఫినాలె ఆ అదృష్టవంతురాలు ఎవరో



**హైదరాబాద్:** మిస్ వరల్డ్ కంటెస్ట్.. చివరిదశకు చేరుకుంది. ఇది 72వ ఎడిషన్. దాదాపుగా నెలరోజుల పాటు సాగిన ఈ పోటీలకు నేటితో తెరపడ నుంది. ఈ సాయంత్రమే గ్రాండ్ ఫినాలె. హైటెక్స్.. దీనికి వేదిక. మిస్ వరల్డ్ కిరీటం కోసం మొత్తం 108 దేశాలు పోటీపడ్డాయి. వారిలో 40 మంది చివరి రౌండ్ కు చేరుకున్నారు. ఫైనల్స్ లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.వివాదాస్పద పరిస్థితుల మధ్య మిస్ ఇంగ్లాండ్ మిల్లీ మ్యాగీ తప్పుకోవడంతో ఈ సంఖ్య తగ్గింది. ఫైనల్ రౌండ్ కు ఎంపికైన వారిలో మిస్ ఇండియా నందిని గుప్తా ఉండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం అందరి దృష్టీ ఆమెపైనే నిలిచింది. టాప్ 5లో రాగలుగుతారా? లేదా అనే ఆసక్తి నెలకొంది.మిస్ వరల్డ్ టైటిల్ ఖరారు చేయడానికి 24 మందితో కూడిన జ్యూరీ ఏర్పాటైంది. బాలీవుడ్ నటుడు సోనూ సూద్, ఫిలాంత్రోపిస్ట్ సుధారెడ్డి, 2014 మిస్ వరల్డ్ డాక్టర్ కెరీనా టర్రెల్, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్ పర్సన్ జూలియా మోర్లె.. ఈ జ్యూరీలో సభ్యులుగా ఎంపికయ్యారు. విన్నర్ కు మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా కిరీటాన్ని ధరింపజేస్తారు.2016 మిస్ వరల్డ్.. స్టెఫానీ డెల్వాలె, సచిన్ కుంభర్ ఈ కార్యక్రమాన్ని హోస్ట్ చేస్తారు. ఫైనల్స్ ఆరంభం కావడానికి ము ందు- బాలీవుడ్ సెలెబ్రెటీస్ జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ ఖట్టర్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వనున్నారు. మిస్ వరల్డ్ 2017 నిలువనున్నారు.

## వేములవాడ రాజన్న కోడెల మరణమృదంగం..



**సిరిసిల్ల జిల్లా:**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజే శ్వరస్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో తరచూ కోడెలు మృత్యువాత పడటం ప్రస్తుతం అందరినీ ఆందోళనకు గురి చేసింది. కేవలం రెండు రోజులు వివిధ లోనే 14 కోడెల మృతి చెందాయని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. నిన్న ఎనిమిది కోడెలు వివిధ కారణాలతో మృతి చెందాయి.ఈనెల 28 న మూడు కోడెలు మృతి చెందాయి.వేములవాడ రాజన్న ఆలయ కోడెల మరణ మృదంగంమృతి చెందిన కోడెలను గోశాల సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్ల ద్వారా తీసుకెళ్లి మూలవాగులో పూడ్చి వేశారు. రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు మొక్కు ల రూపంలో స్వామివారికి సమర్పించే కోడెలను ఆలయ అధికారులు తిప్పాపూర్ గోశాలలోనే సంరక్షిస్తుంటారు.కోడెల మొక్కుల ద్వారా ఆలయానికి రూ కోట్ల ఆదాయం సమకురుతున్నప్పటికీ వాటి సంరక్షణ పై నిర్లక్ష్యం వహిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇదిలా ఉంటే వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలలో కోడెలు మరణించడం బాధాకరమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలని ఈవోకు సూచించానని తెలిపారు. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం కేసీఆర్ ఇతర అవసరాలకు వాడారని ఆరోపించారు. కొడెలని రక్షించాల్సిన బాధ్యత దేవస్థానం బోర్డుపైనే ఉందన్నారు. అందుకు సరైనా ప్రణాళికలు రూపొందించాలని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు.గోశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్కాగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆలయ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కోడెల మృతి నేపథ్యంలో వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.కోడెల మృతిపై కలెక్టర్ క్లారిటీఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు.కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

## కమ్మవారందరినీ ఒకే తాటిపైకి తేవటమే కేజీఎఫ్ లక్ష్యం



**తమిళనాడు:**ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ వారందరినీ ఒకే తాటి పైకి తీసుకు రావటమే లక్ష్యంగా పని చేస్తున్నా మని కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్య క్షులు జెట్టి కుసుమ కుమార్ వెల్లడిం చారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక కమ్మ సంఘాలు ఉన్నాయని.. వారందరినీ ఒకే గొడుగు కిందకు తీసుకు రావలనే సంకల్పంతో ఈ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. తమిళనాడులోని ఉన్న దాదాపు పది లక్షల మంది కమ్మ వారితో కమ్మ మహానాడు నిర్వహించనున్నట్లు కుసుమ కుమార్ వెల్లడించారు. ఇందుకు సన్నాహక సమావేశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు.తమిళనాడులోని కమ్మ వారిందరినీ ఒకే తాటి మీదకు తీసుకొచ్చేందుకు తమిళనాడులో కేజీఎఫ్ కమ్మ మహానాడు నిర్వహించాలని నిర్ణయించినట్లు కేజీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు జెట్టి కుసుమ కుమార్ వెల్లడించారు. కమ్మవారు వ్యాపారస్తులుగా గానే కాకుండా సినిమా రంగంలోనూ పారిశ్రామిక రంగంలోనూ రాణిస్తూ సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్నట్లు వివరించారు. వ్యవస్థను శాసించా లంటే రాజ్యాధికారం ఉండాలని పేర్కొన్నారు. అందులో భాగంగా కమ్మజాతి రాజ్యాధికారం ఉండే లా గ్రామస్థాయి నుంచి కమ్మ యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా కార్యాచరణ ఉంటుందని చెప్పారు. అన్ని పార్టీలలో కమ్మవారి ఎదగాలన్న ఉన్నత లక్ష్యంతో కేజీఎఫ్ పనిచేస్తుందని ప్రకటించారు. రాబోయే డిసెంబర్, జనవరిలో 10 లక్షల మందితో కేజీఎఫ్ మెగా సమ్మిట్ ను తమిళ కమ్మ మహానాడుగా జరపుతామని వెల్లడించారు.దీనికోసం సన్నాహక సమావేశాలను జూన్ 1వ తేదీ ఆదివారం చెన్నై లోని పూందమల్లి హై రోడ్డు, అమింజ్ కరైలో ఉన్న అయ్యావో మహల్ వేదికగా నిర్వహిస్తున్నట్టు వివరించారు. అదే విధంగా జూన్ 15వ తేదీన మధురై లోనూ, జూన్ 22వ తేదీన కోయంబత్తూరులోనూ సన్నాహక సమావేశా లు నిర్వహిస్తున్నామని కుసుమ కుమార్ చెప్పుకొచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో తమిళనాడు రాష్ట్రంలో ఉన్న కమ్మ సంఘాల నాయకులు అందరూ పాల్గొని ఈ కమ్మ మహానాడు ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కేజీఎఫ్-తమిళనాడు ప్రముఖులు రంగభాష్యం, ముంద్రు శ్రీనివాస్ రావు, ప్రతాప్ నాయుడు, రామన్ నాయుడు, డి.నరేంద్రన్ నాయుడు, నేతాజీ నాయుడు.

## సామాన్యులకు పండుగలాంటి వార్త చెప్పిన కేంద్రం



**హైదరాబాద్:**మాన్య ప్రజలకు కేంద్రం శు భవార్త చెప్పింది. ధరలపెరుగుదలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులకు వంట నూనె ధరల తగ్గింపుతో కేంద్రం గుడ్ న్యూస్ చెప్పి ంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం క్రూడ్ ఆయిల్ దిగుమతి సుంకాలను తగ్గిస్తూ తీసు కున్న నిర్ణయంతో సామాన్య మధ్యతరగతి ప్రజల నెత్తిన పాలు పోసినట్లయింది.క్రూడ్ ఆయిల్స్ పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ 20 శాతం నుంచి 10 శాతానికిక్రూడ్ పామ్ ఆయిల్, క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ సన్ఫ్లవర్ ఆయిల్ ల పైన బేసిక్ కస్టమ్స్ డ్యూటీని 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయం నేటి నుంచి అమల్లోకి వచ్చిందని ఆహార కార్యదర్శి సంజీవ్ చోప్రా వెల్లడించారు. ఇది దేశీయ రిఫైనింగ్ పరిశ్రమలకు మద్దతుగా నిలుస్తుందని, వంట నూనెల వినియోగదారులకు కూడా ఇది ఊరటనిచ్చే అంశమని ఆయన పేర్కొన్నారు.భారతదేశం దాదాపు 50 శాతం వంట నూనెల కోసం విదేశీ దిగుమతుల పైన ఆధారపడింది. గతంలో దిగుమతి సుంకాలు పెంచిన సమయంలో నూనె ధరలు కూడా పెరిగాయి. ఇప్పుడు దిగుమతి సుంకాలు తగ్గించడంతో నూనె ధరలు కూడా తగ్గుతాయని అందరూ అంచనా వేస్తున్నారు. భారతదేశం పామాయిల్ ను ముఖ్యంగా మలేషియా, ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది.

## కాంచీపురం సహా, 5 రోజుల షెడ్యూల్, ప్యాకేజీ




**కాచిగూడ :**ఐఆర్సీటీసీ మరో ప్యాకేజీ ప్రకటించింది. "అరుణాచల మోక్ష యాత్ర" టూర్ ప్యాకేజీని ఖరారు చేసింది. తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో అరుణాచలం కు భక్తులు వెళ్తూ ఉంటారు. వీరి కోసం ఐఆర్సీటీసీ కాచిగూడ నుంచి ఈ యాత్రలో పుదుచ్చేరిలోని చారిత్రక ప్రాంతాలు, బీచ్ లో గడపటంతో పాటుగా అరుణాచలం, కాంచీపురం సందర్శించే వీలు ంది. మొత్తం 5 రోజుల తీర్థ యాత్రలో భాగంగా పలు సందర్శనీయ స్థలాలను ఎంపిక చేసారు. ప్యాకేజీలో ధరలను వెల్లడించారు.ఐఆర్సీటీసీ అరుణాచల మోక్ష యాత్ర వ్యవధి 4 రాత్రులు/5 రోజులు గా పేర్కొన్నారు. ప్రతీ గురువారం ఈ పర్యటన ప్రారంభం అవుతుంది. అరుణాచల మోక్ష యాత్ర ద్వారా అరుణా లం, పుదుచ్చేరి, కాంచీపురం సందర్శించే అవకాశం కల్పిస్తోంది. 5 రోజులు (4 రాత్రులు) కొనసాగే ఈ యాత్రను హైదరాబాద్ కాచిగూడ స్టేషన్ నుంచి ప్రతి గురువారం నిర్వహిస్తోంది. కాగా, ఈ ప్యాకేజీ ధరలను నిర్ధారించారు.డబల్ షేరింగ్ 20,060, ట్రిపుల్ షేరింగ్ 15,160, 5 నుంచి 11 ఏళ్లలోపు చిన్నారులకు విత్ బెడ్ 11,750, వితవుట్ బెడ్ 9,950 టిక్కెట్ ధర నిర్ణయించింది.

## హనీ ట్రాప్ లో పడి దేశ రహస్యాలు అమ్మేసిన ఇంజనీర్..



**ఢిల్లీ:**భారతదేశ రక్షణ రంగానికి సంబంధించిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని పాకిస్తాన్కు చేరవేస్తున్న ఒక ఇంజనీర్ను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. థానే జిల్లాకు చెందిన ఈ యువ ఇంజనీర్ పాకిస్తాన్ ఏజెంట్ల 'హనీ ట్రాప్'లో పడి దేశ రహస్యాలను అమ్మేసినట్లు దర్యాప్తులో తేలింది. మన యుద్ధనౌకలు, సబ్మెరైన్ల వివరాలతో పాటు కీలక సమాచారాన్ని పాకిస్తాన్కు చేరవేసినట్లు పోలీసులు గుర్తించారు.ఫేస్బుక్ ద్వారా వల పన్నిన పాక్ ఏజెంట్లుపోలీసుల వివరాల ప్రకారం.. థానేలోని కల్యాన్కు చెందిన రవీంద్ర వర్మ (27) అనే మెకానికల్ ఇంజనీర్ను పోలీసులు అరెస్టు చేశారు. 2024లో రవీంద్ర వర్మ ఫేస్బుక్లో పాయల్ శర్మ, ఇస్ ప్రీత్ అనే పేర్లతో ఉన్న పాకిస్తాన్ ఏజెంట్లతో పరిచయం చేసుకున్నాడు. ఆ ఏజెంట్లు తమను భారతీయులుగా పరిచయం చేసుకుని, ఒక ప్రాజెక్ట్కు సంబంధించి యుద్ధనౌకల గురించి సమాచారం కావాలని వర్మను కోరారు.ఈ విధంగా వారి మధ్య కొన్ని రోజులు సంభాషణలు సాగాయి. ఈ పరిచయం బలపడిన తర్వాత, రవీంద్ర వర్మ భారతీయ యుద్ధనౌకలు, సబ్మెరైన్లకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని వారికి అందించడం ప్రారంభించాడు. పాకిస్తాన్ ఏజెంట్లకు ఉద్దేశపూర్వకంగానే ఈ సమాచారాన్ని షేర్ చేసినందుకు బదులుగా, అతని బ్యాంక్ ఖాతాలో భారీ మొత్తంలో డబ్బు జమ అయినట్లు పోలీసులు గుర్తించారు.రహస్య సమాచారం లీక్రవీంద్ర వర్మ ఒక డిఫెన్స్ టెక్నాలజీ కంపెనీలో జూనియర్ ఇంజనీర్గా పనిచేస్తున్నాడు. ఈ ఉద్యోగం కారణంగా అతనికి దక్షిణ ముంబైలోని నేవల్ డాక్యార్డ్ ప్రవేశం ఉంది. అంతేకాకుండా, అతను నావికాదళ నౌకలు మరియు సబ్మెరైన్లలో కూడా ప్రయాణించగలడు. అయితే, నేవల్ డాక్యార్డ్లోకి ఫోన్ తీసుకెళ్లడానికి అనుమతి లేదు. దీని కారణంగా అతను లోపలి సమాచారాన్ని స్కెచ్ల రూపంలో లేదా ఆడియో నోట్స్ ద్వారా బయటి వ్యక్తులకు చేరవేసేవాడు. నిందితుడు సబ్మెరైన్లు, యుద్ధనౌకల పేర్లను కూడా పాకిస్తాన్ ఏజెంట్లతో పంచుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇది దేశ భద్రతకు తీవ్ర ముప్పు కలిగించే అంశంగా భావిస్తున్నారు. కస్టడీలోకి రవీంద్ర వర్మవర్మను కోర్టులో హాజరుపరచగా, ముంబైలోని యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ అతడిని తమ కస్టడీలోకి తీసుకుంది. అధికారులు ఈ కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. రవీంద్ర వర్మకు ఇంకా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి. ఎంత సమాచారం లీక్ అయింది. దీని వెనుక పెద్ద నెట్వర్క్ ఉందా వంటి విషయాలను %ూూ% అధికారులు కూపీ లాగుతున్నారు. ఈ కేసు దేశ భద్రతకు సంబంధించినది కావడంతో, దర్యాప్తును చాలా గోప్యంగా, తీవ్రంగా కొనసాగిస్తున్నారు.

## జగన్ బాగా కావలసిన మనిషి అంటున్న టీడీపీ పెద్దాయన



**అమరావతి:**టీడీపీలో ఉన్న వారికి జగన్ కావాల్సిన వారుగా ఉండడం విచిత్రమే. గతకాలం రాజకీయాల్లో అయితే ఇది సరే అనుకోవచ్చు. ఉప్పు నిప్పులా ఉన్న వర్తమాన రాజకీయాల్లో చూస్తే కనుక కచ్చితంగా ఆశ్చర్యపడాల్సిందే. ఇంతకీ టీడీపీలో ఉన్న పెద్దాయనకు జగన్ ఎందుకు కావాల్సిన మనిషి అయ్యారు ఏమా కథా అంటే చాలానే ఉంది మ్యాటర్.ఆయన పేరు జేసీ ప్రభాకర్ రెడ్డి. జేసీ బ్రదర్స్ లో ఒకరు. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుతం తాడిపత్రి మున్సిపాలిటీ చైర్మన్ గా ఉన్నారు. ఇక ఆయన రాజకీయం అంతా కాంగ్రెస్ లోనే సాగింది. అన్న జేసీ దివాకరరెడ్డితో కలసి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ లోనే ఉండేవారు. కాంగ్రెస్ లో ఆయనకు అత్యంత సన్నిహిత నేత వైఎస్సార్. అలా వైఎస్సార్ తో ఉన్న అనుబంధంతోనే జగన్ ఆయనకు కావాల్సిన మనిషి అయ్యారని అంటున్నారు. పైగా జగన్ తల్లి విజయమ్మ పుట్టినిల్లు తాడిపత్రి. అలా కూడా జగన్ ఆయనకు దగ్గర వారు. తాజాగా జేసీ ప్రభాకరరెడ్డి ఒక టీవీ చానల్ లో మాట్లాడుతూ జగన్ మీద చాలా కామెంట్స్ చేసారు. జగన్ వైఖరిని ఆయన నిశితంగా విమర్శించారు.మళ్ళీ మేమే అధికారంలోకి వస్తాం అందరి సంగతి తేలుస్తామని జగన్ అనడాన్ని పూర్తిగా తప్పుపట్టారు. కాలం మారింది. గతంలోలా జనాలు లేరు. అన్నీ వింటున్నారు, చూస్తున్నారు, వారికి అన్నీ తెలుసు అని జేసీ అన్నారు. జగన్ బెదిరించే ధోరణిని మానుకోకపోతే ఆయన రాజకీయ జీవితం పూర్తిగా భూస్థాపితం అవుతుందని హెచ్చరించారు.వైఎస్సార్ మాదిరిగా జగన్ వ్యవహరించాలని సూచించారు. వైఎస్సార్ అందరి పట్ల ప్రేమను కనబరచేవారు అని జేసీ అన్నారు. తాము ఎపుడు ఎదురుపడినా ఆప్యాయంగా పలకరించేవారు అని గుర్తు చేసుకున్నారు. ఆయన లక్షణాలు జగన్ కి రాలేదని విమర్శించారు.జగన్ వైఖరి మారకపోతే ఆయన ఎప్పటికీ మళ్లీ సీఎం కాలేదని జోస్యం చెప్పారు. జగన్ తీరు మార్చుకుంటే కనుక ఏదో నాటికి అవకాశం ఉంటుందని ఇదే జేసీ చెప్పడం విశేషం. ఇదిలా ఉంటే జేసీ ప్రభాకరరెడ్డి టీడీపీలో ఉండి జగన్ ని కావాల్సిన మనిషివి కాబట్టే చెబుతున్నాను అనడం మీద చర్చ సాగుతోంది. ఆయన ఉన్నది టీడీపీ. తాజాగా టీడీపీ మహానాడులో జగన్ మరోసారి సీఎం అయ్యే చాన్స్ లేదని నాయకులు అంతా మాట్లాడుతూ కుండబద్ధలు కొట్టారు.కానీ జగన్ తీరు మారితే చాన్స్ ఉందని జేసీ అంటున్నారు. ఏమిటో జేసీ తీరు ఇలా ఉంది అంతా అనుకుంటున్నారు. అయితే ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడే జేసీ అదే నోటితో లోకేష్ ని కూడా బాగానే పొగిడారు. లోకేష్ లో పరిపక్వత బాగా వచ్చిందని ఆయన జనంతో మమేకం అవుతున్నారని అందువల్ల మంచి ఫ్యూచర్ ఉందని చెప్పారు. అంతే కాదు రాయలసీమలో మహానాడు అంటే ఎలా అని కొంత భయపడ్డానని కానీ వచ్చిన జనాన్ని చూసేసరికి మాత్రం తనకే ఆశ్చర్యం వేసింది అన్నారు. బడుగు బలహీన వర్గాల వారు వచ్చారని అంతా టీడీపీ కూటమి పట్ల పూర్తి సంతృప్తిగా ఉన్నారని ఆయన చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని దానికి నిదర్శనమే సునా మీగా మహానాడుకు వచ్చిన జనాలు అని జేసీ అంటున్నారు. మొత్తానికి జేసీ అటు జగన్ ని ఇటు లోకేష్ ని ఏకకాలంలో తలచుకుని తన మార్క్ పాలిటిక్స్ ఇదే అని చెప్పేశారు.

## భారత్ లో పాక్ బలగం వీరే ఏమిటీ నెట్ వర్క్



**ఢిల్లీ:**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఇలా భారత్ ప్రతీకార దాడుల తర్వాత భారత నిఘా సంస్థలు అత్యంత అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో భారత్ లోని పాక్ బలగం బ్యాచ్ లను వేటాడం మొదలుపెట్టాయి. ఈ సమయంలో సరిహద్దు రాష్ట్రాలతో పాటు దేశ రాజధానిలోనూ కలిపి సుమారు 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.అవును... భారత్ లో ఉంటూ, భారతీయులుగా ఉంటూ పాకిస్థాన్ కు గూఢచర్యం చేస్తున్న వ్యక్తులను అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలో.. గత నెలరోజుల్లో రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఢిల్లీలలో సుమారు 15 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు!జ్యోతి మల్హోత్రా:ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రా కు ఐ.ఎస్.ఐ. కార్యకర్తలతో సంబధాలు ఉన్నాయనే ఆరోపణలపై ఆమెను ఈ నెలలో హర్యానా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చెస్తున్న అధికారుల ప్రకారం... ఆమెకు ఢిల్లీలోని పాక్ హైకమిషన్ లోని వ్యక్తులతో ప్రత్యక్షంగా సంబంధాలు కలిగి ఉన్నట్లు తెలుస్తోంది.ఇదే సమయంలో.. ఆమె వారితో ఉన్న సంబంధాల మేరకు కనీసం రెండు సార్లు పాకిస్థాన్ ను సందర్శించినట్లు నిర్ధారించబడిందని అంటున్నారు. ఈ క్రమంలో ఆమె డానిష్, షాహిద్, అహ్సన్ అనే పాకిస్థాన్ నిఘా అధికారులతో సంభాషించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో.. ఆమె నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లను పరిశీలించి ఆమెకు ఐ.ఎస్.ఐ.తో సంబంధంపై నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది!సహదేవ్ సింగ్ గోహిల్:గుజరాత్ లోని కచ్ జిల్లా నివాసి సహ్దేవ్ సింగ్ గోహిల్.. కొత్తగా నిర్మించిన భారత వైమానిక దళం, సరిహద్దు భద్రతా దళాలకు సంబంధించిన పలు ఫోటోలు, వీడియోలను ఒక విదేశీ ఏజెంట్ తో పంచుకున్నారనే ఆరోపణలపై అతనిని గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అధికారులు ఈ నెల ప్రారంభంలో అరెస్ట్ చేశారు. తాజాగా ఈ విషయాన్ని ధృవీకరించారు.ఈ క్రమంలో 2023లో వాట్సప్ ద్వారా తనను తాను అదితి భరద్వాజ్ అని చెప్పుకున్న వ్యక్తితో గోహిల్ కు పరిచయం ఏర్పడిందని సీనియర్ ఏటీఎస్ అధికారి తెలిపారు. అయితే... భరద్వాజ్ అనేది పాకిస్థాన్ నిఘాన్ సంస్థ ఉపయోగించే కవర్ ఐడెంటిటీ అని దర్యాప్తు అధికారులు విశ్వసిస్తున్నారు.మోతీరామ్ జాట్:జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్.ఐ.ఏ) ప్రకారం.. 2023 నుంచి పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారులతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) లోని ఏ.ఎసై. గా పనిచేస్తున్న మోతీరామ్ జాట్ సంప్రదింపులు జరుపు తున్నాడు! రహస్య సమాచారన్ని అందజేసినందుకు అతడికి డబ్బులు ముట్టాయి! అవన్నీ జాట్ భార్య ఖాతాలో జమైె నట్లు గుర్తించారని అంటున్నారు. ప్రస్తుతం ఇతడు ఎన్.ఐ.ఏ. కస్టడ ీలోనే ఉన్నాడు.రవీంద్ర వర్మ:మహారాష్ట్రలోని అరెస్ట్ చేసింది.

## మిస్ వరల్డ్ హెూదాకు రాజీనామా చేసిన ఏకైక సుందరి ఆమే



**హైదరాబాద్:**మిస్ వరల్డ్ పోటీల నిర్వాహణ చాలా కట్టుదిట్టంగా సాగుతుంది. కఠినమైన నిబంధనలు ఉంటాయి. ఏ చిన్న పొరపాటు జరిగినా.. సదరు సంస్థకు జరిగే డ్యామేజ్ అంతా ఇంతా కాదు. ఈ కారణంతోనే.. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వారికి పలు నియంత్రణలు ఉంటాయి. ఫైనల్ పోటీలు జరిగే మూడు వారాలు తన కుటుంబ సభ్యులు మొదలు ఎవరితోనూ ఆమె టచ్ లో ఉండకూడదు. ఆ మాటకు వస్తే.. ఒకే హెూటల్లో ఉన్నప్పటికి అనుమతి లేకుండా వారిని కలిసే వీలు ఉండదు.మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వారికి మాత్రమే మిస్ వరల్డ్ సంస్థ ఖర్చులు భరిస్తుంది. వారి కుటుంబ సభ్యుల్లో ఏ ఒక్కరికి కూడా ఖర్చుల బాధ్యతను తీసుకోదు. ఆ మాటకు వస్తే.. మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే వారు.. వారి మేకప్ ను వారే చేసుకోవాల్సి ఉంటుంది. వారి క్యాస్టూమ్స్ ను వారే సిద్ధం చేసుకోవాల్సి ఉంటుంది. అందుకే.. పోటీలకు వచ్చే వారు భారీ లగేజీలతో వస్తుంటారు. పోటీదారులు పలు సందర్భాల్లో ఒకరికొకరు సాయం చేసుకుంటూ ఉంటారు.ఈ పోటీల్లో పాల్గొనే వారు కచ్చితంగా 17 ఏళ్ల నుంచి 27 ఏళ్ల వరకు మాత్రమే అర్హులు. పెళ్లి చేసుకొని ఉండకూడదు. అవివాహితులకు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనే అర్హత ఉంటుంది. అయితే.. ఈ పోటీల్ని ప్రారంభించిన నాటి నుంచి ఒకే ఒక్క సందర్భంలోనే విజేత.. తన ఏడాది టర్మ్ పూర్తి కాక ముందే తన హెూదాకు రాజీనామా చేయాల్సిన ప్రత్యేక సందర్భం ఒకటి చోటు చేసుకుంది. దీనికో ఆసక్తికర సంఘటన ఉంది.తన టర్మ్ పూర్తి కాక ముందే రాజీనామా చేసిన తొలి మిస్ వరల్డ్ గా 1974 విజేత హెలెన్ మోర్గన్ గా చెప్పాలి. ఆమె టైటిల్ సొంతం చేసుకున్న నాలుగు రోజులకే ఆమెకు ఏడాదిన్నర బిడ్డ ఉన్న విషయం బయటకు వచ్చింది. దీంతో ఆమె తన హెూదాకు రాజీనామా చేయాల్సి వచ్చింది. మిస్ వరల్డ్ సంస్థ నిబంధనల్ని ఉల్లంఘించటంతో ఆమె రాజీనామా చేయాల్సి వచ్చి ంది.మిస్ వరల్డ్ విజేతల్లో మోస్ట్ బ్యూటీఫుల్..చెబుతారు.

## 'హార్వర్డ్ పై పగ' కీలక విషయం చెప్పిన ట్రంప్ జీవిత చరిత్ర రచయిత



**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హార్వర్డ్ యూనివర్సిటీ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీన్ని చాలా మంది హార్వర్డ్ పై ట్రంప్ యుద్ధం గా అభివర్ణిస్తున్నారు. అయితే.. ట్రంప్ కు హార్వర్డ్ పై ఎందుకు ఇంత కోపం, ఎందుకిత పగ అనే ప్రశ్నలకు.. ఆయన కుమారుడు బారన్ ట్రంప్ కారణం అని ప్రచారం జరగ్గా.. కాదు, ట్రంపే కారణం అనే విషయం తాజాగా తెరపైకి వచ్చి ంది.అవును... హార్వర్డ్ విశ్వవిద్యాలయంపై ట్రంప్ యుద్ధాన్ని తీవ్రతరం చేసిన సంగతి తెలిసిందే! దీనికి కారణం ఆయన కుమారుడు బారన్ ట్రంప్ నుంచి వచ్చిందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుంది. కానీ.. డొనాల్డ్ ట్రంప్ జీవిత చరిత్ర రచయిత మైఖేల్ వోల్ఫ్ మాత్రం మరో విషయాన్ని సూచించారు. అతని ప్రకారం... హార్వర్డ్ తిరస్కరించింది బారన్ ను కాదు.. డొనాల్డ్ ట్రంప్ నే! దీంతో.. ఈ విషయం వైరల్ గా మారింది.'ది డైలీ బీస్ట్' తో పాడ్ కాస్ట్ లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జీవిత చరిత్ర రచయిత వోల్ఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా... ట్రంప్ తో సంబంధం ఉన్న చాలా మంది హార్వర్డ్ లో చదువు కున్నారని హెూస్ట్ జోవన్నా కోల్స్ అడగ్గా... కానీ, ట్రంప్ హార్వర్డ్ లోకి రాలేదు.. కాబట్టి ఆయన ఎల్లప్పుడూ దానిపై ద్వేషాన్ని కలిగి ఉంటారు అని వోల్ఫ్ అన్నారు!వెంటనే ఈ విషయంపై వైట్ హౌస్ ప్రతినిధి టేలర్ రోజర్స్ స్పందించారు. ఇందులో భాగంగా... వారిద్దరూ (జోవన్నా క్లిక్ బైట్ కోసం నకిలీ వార్తలను ప్రచారం చేస్తూ, అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. విజయవంతమైన వ్యాపారవేత్తగా.. చరిత్రలో అత్యంత పరివర్తన చెందిన అధ్యక్షుడిగా ఎదగడానికి డొనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ వంటి అవినీతి సంస్థకు దరఖాస్తు చేసుకొవాల్సిన అవసరం లేదని అన్నారు.కాగా... డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ మిలటరీ అకాడమీలో నాలుగు సంవత్సరాలు చదివిన తర్వాత 1964లో ఫోర్డ్ హెూమ్ విశ్వవిద్యాలయంలో చదువుకున్నాడు. రెండూ సంవత్సరాల తర్వాత అతను పెన్సిల్వేనియా యూనివర్సిటీలోని వార్టన్ స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ అండ్ కామర్స్ కు బదిలీ అయ్యారు. అక్కడ ఆర్థిక శాస్త్రంలో బ్యాచిలర్ డిగ్రీని పొందారు.ఈ క్రమంలో... అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ యూనివర్సిటీలో దరఖాస్తు చేసుకున్నారా లేదా అనే దానిపై అధికారిక డేటా అందుబాటులో లేదు.

# ల్యాదెల్లలో ఏర్పాటు చేయనున్న మహిళా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం

**అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. మే. 31.** :దామెర మండలం ల్యాదెల్లలో ఏర్పాటు చేస్తున్న మహిళా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. అనంతరం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ల్యాదల్లలో సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల ఆత్మకూరు,దామెర, నడికూడ, పరకాల రూరల్ టౌన్ మహిళలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రతి ఇంట్లో ఒకరికి ఉపాధి అవకాశాలు పొందు తారని, త్వరలో దామెర మండల కేంద్రంలో డైరీ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు.

# ఓదెల వ్యవసాయం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం



**ఓదెల: మే 31**

పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలో వ్యవసాయ శాఖ, రామగిరి జిల్లా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ముందస్తు సాగు విధానంపై రైతులకు అవగాహన సదస్సులు ఇందుర్తి, పోత్కపల్లి, నాంసానిపల్లి, గ్రామ పంచాయతీ నందు నిర్వహించడం జరిగింది.ఇందులో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ శాఖలైన పౌల్ట్రీ, చేపల పెంపకం, కూరగాయల సాగు చేపట్టాలని వివరించారు. అలాగే మహిళా సంఘాలకు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు అలాగే డ్రోన్ పై రైతులకు అవగాహన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రామగిరి జిల్లా శాస్త్రవేత్తలైన శ్రీనివాస్ భాస్కరరావు, వినోద్ కుమార్, కిరణ్, వ్యవసాయ శాఖ నుండి ఏవో భాస్కర్, ఏ ఈ ఓ సంధ్య, కిరణ్,మౌనిక, రైతులు పాల్గొన్నారు.

# ఆర్కే6 ఇంక్లైన్ డీజీఎం శ్రీ ఇ తిరుపతికి ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం



**శ్రీరాంపూర్ : మే 31, :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆర్.కే.6 ఇంక్లైన్ డీజీఎం శ్రీ ఇ. తిరుపతి కి శనివారం తమ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా, ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్య ్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీరాంపూర్ ఏరియా జెట్టి శంకర్ రావు మాట్లాడుతూ.. తిరుపతి నాయకత్వ పటిమను కొనియాడారు.శ 2024-25 ఆర్థిక సంవత్సరంలో తిరుపతి సారథ్యంలో ఆర్.కే.6 ఇంక్లైన్ తమ లక్ష్యాన్ని 18 రోజుల ముందుగానే సాధించిందని తెలిపారు. ఇది ఆయన సమర్థవంతమైన నాయకత్వానికి, అంకితభావానికి నిదర్శనమన్నారు. అంతేకాకుండా గని ఆధునికీకరణ పనులలో ఆయన కృషి ఎంతో ఉందని, 2024 సంవత్సరంలో జీరో యాక్సిడెంట్ కేసులను నమోదు చేయడంలో ఆయన పాత్ర కీలకమని శంకర్ రావు గ ప్రత్యేకంగా ప్రస్తావించారు.తిరుపతి సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన భవిష్యత్ జీవితం ఆనం దమయంగా ఉండాలని ఐ.ఎన్.టి.యు.సి నాయకులు, కార్మికులు ఆకాంక్షించారు. ఈ కార్య్ర కమంలో సీనియర్ ఐ.ఎన్.టి.యు.సి నాయకులు గరిగే స్వామి, తిరుపతి రాజు, కలవేన శ్యామ, భీమ్ రవి, ఇ. సంతోష్ కుమార్, జి. మహేష్, పిట్ సెక్రటరీ ఎలుపుల ప్రవీణ్ పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన సమాచార హక్కు రక్షణ చట్టం

**- 2005 రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కొండగుర్ల కమలాకర్**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా : మే 31,** :కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కొండగుర్ల కమలాకర్ గౌరవ డాక్టరేట్ ను పొందారు. గత కొన్ని సంవత్సరాల నుండి సమాచార హక్కు చట్టం పై, మానవ హక్కులపై, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల సోషల్ ఆడిట్ లో లబ్ధిదారులకు వారి హక్కులపై చైతన్య పరచడం మరియు ఇతర సామాజిక కార్యక్రమాల ద్వారా సమాజ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించిన నేషనల్ నింబల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ (ఎన్.ఎన్.హెచ్.ఆర్.ఎఫ్) సామాజిక రంగంలో కమలాకర్ కు గౌరవ డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భంగా కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ.. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఎన్జీవో సొసైటీ ద్వారా సామాన్యులకు చట్టాలపై గ్రామస్థాయి నుండి అవగాహన కల్పిస్తూ.. ఎన్నో సమస్యల పరిష్కారాలను కృషి చేసినందుకు తన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ తో సత్కరించటం నాకు దక్కిన అరుదైన గౌరవం అన్నారు. ఈ సత్కారంతో తనకు సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు.

# గుర్రంపోడు మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘనంగా ఎస్సై మధు జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు:మే 31,**

:గుర్రంపోడు మండల సబ్ ఇన్స్పెక్టర్ పసుపులేటి మధు జన్మదిన వేడుకలను శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో గుర్రంపోడు మండల పాత్రికేయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై పసుపులేటి మధును గుర్రంపోడు మండల పాత్రికేయులు శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల పాత్రికేయులు రావుల వెంకటనారాయణ గౌడ్, కొత్త నాగరాజు,ఎడవల్లి రమేష్, వద్దిరెడ్డి శివారెడ్డి,దోటి గణేష్, పోలేపల్లి శేఖర్,ముష్టిపల్లి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి గ్రామ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**:-మద్నూర్ మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్**



**మద్నూర్:మే31,**

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చినటువంటి భూభారతి చట్టం ను జూన్ 3వ తేదీ నుండి ఉదయం10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న సందర్భంగా మద్నూర్ మండలంలోని 23 గ్రామాలలో భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు జూన్ మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు మద్నూర్ మండల తాసిల్దార్ ఎం.డి ముజిబ్ తెలిపారు.భూమి హక్కులలో (పాసు పుస్తకం లో పేర్లు తప్పుగా నమోదు అయిన, భూ విస్తీర్ణం తప్పుగా నమోదు అయిన, భూమి ఇతర వారి ఖాతా లో తప్పుగా నమోదు అయిన పైన తెలిపిన వాటిలో తప్పులు ఉన్నట్లు అయితే రికార్డులు పరిశీలించి వాటిని సరి చేయడానికి ధరఖాస్తు స్వీకరించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు. :- భూమి హక్కులు ఉండి రికార్డులో లేని వారు రికార్డు లలో నమోదు చేసుకోవడానికి చట్టం వచ్చిన నాటి నుండి సం " లోపు ధరఖాస్తూ చేసుకోవాలి. - పెండింగ్ సాదా బైనామా ధరఖాస్తుల పరిష్కారం. - వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమి పై హక్కులు సంక్రమిస్తే వాటిపై విచారించి పరిష్కారం చేస్తారు . - నిషేధిత జాబితా భూమిలో (%ూాూ ూాష్%.) అసైన్డ్ భూములలో ఇప్పటికే భూమి హక్కులు పొంది, ఏమైనా తప్పుగా నమోదు అయిన, రికార్డులలో నమోదు కానీ, సమస్యలు ఉంటే వాటిపై కూడా దరఖాస్తులు స్వీకరిస్తారు - సివిల్ లేదా రెవెన్యూ కోర్టు తీర్పు, లోక్ అదాలత్ అవార్డ్, అసైన్డ్ మెంట్ పట్టా, 38ఈ సర్టిఫికెట్, 13బి సర్టిఫికెట్, ఓ. ఆర్.సి, సేల్ సర్టిఫికెట్ మొదలగు వాటి ద్వారా హక్కులు సంక్రమిస్తే వాటిని పరిశీలించి రికార్డు ల ప్రకారం ఉన్నట్లు అయితే పరిష్కరిస్తారు. - భూమి పట్టా దారుకు రికార్డు లలో ఉన్న దానికంటే తక్కువగా నమోదు అయినట్లు (%జుళ్వత్%) అయితే దాన్ని సరి చేయుటకు దరఖాస్తు తీసుకుంటారు. పైన పేర్కొన్న అంశాల వారిగా గ్రామాలలో జరిగే భూభారతి రైతు సదస్సులలో దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని , ఈ సదస్సులను మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ గారు కోరారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు మండలంలోని 23 గ్రామాలలో భూభారతి రైతు సదస్సులు రెండు బృందాలుగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ అరకు అనే పేరుతో నిర్మించిన రిసార్ట్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

**విచారణ చేపట్టిన డి.ఎల్.పి. ఓ. సాధన**



**రంగారెడ్డి జిల్లా : మే 31,**

మంచాల మండలం ఆరుట్ల గ్రామపం చాయతీ పరిధిలోని తెలంగాణ అరకు పేరుతో జరిగిన నిర్మాణ అనుమతుల విషయంలో నివాస అనుమతులతో రిసార్ట్ నిర్మించడంపై గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయం భారీగా గండి పడుతుందని, పంచాయతీరాజ్ చట్టాలకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారని గ్రామపం చాయతీ కార్యదర్శి పై కలెక్టర్ కి ప్రజావాణి ద్వారా ఫిర్యాదు ఇవ్వగా... డిపిఓ ఆదేశాల మేరకు డీ.ఎల్.పి.ఓ సాధన శుక్రవారం సంబంధిత తెలంగాణ అరకు పేరుతో నిర్మించిన రిసార్టుని సందర్శించారు. నిర్మాణ అనుమతుల విషయంలో విచారణ చేపట్టి జిల్లా పంచాయతీ అధికారికి నివేదిక త్వరలో అందిస్తానని తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ బైగాని వీరస్వామి గౌడ్ కు మోకుదెబ్బ నివాళులు

**-పూలమాల వేసి నివాళులు అర్పించిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**



**దుగ్గొండి:31 మే**

వరంగల్ జిల్లా,దుగ్గొండి మండలం ఈనాడు జర్నలిస్ట్ గా 32 ఏళ్లుగా తన కలంతో సేవలందించిన బైగాని వీరాస్వామి గౌడ్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. శనివారం ఆయన పార్థీహ దేహంపై గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ:పాత్రికేయ వృత్తితో పాటు సామాజిక, గౌడ కులస్తులు కోసం వీరాస్వామి గౌడ్ చేసిన సేవలను మర్చిపోలేని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కమిటీ నాయకులు మచ్చిక రాజు గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, నర్సంపేట నాయకులు రాకం రాజమౌళి గౌడ్, గైని మురళి గౌడ్, కోల తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురం గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**-పేద ప్రజలకు ఆరోగ్యం అందించే విషయంలో సీఎం సహాయనిధి పథకం వరం లాంటిదని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు**



**చెన్నారావుపేట: 31 మే**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,లింగాపురం గ్రామంలో బాధి తులకు రూ.1లక్ష 58వేల ముఖ్య మంత్రి సహా ఓయక నిధి చెక్కులను చెన్నారావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అందజేశారు.గ్రామానికి చెందిన గుగులోతు శ్రీలేఖ 60వేలు, పల్లాటి లింగమూర్తి 57వేలు, గొట్టే మల్లేష్ 22వేలు, ఇందూరి శంకర్ 19వేల రూపాయల చెక్కులు అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచి స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తుంది అని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొందిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కులు అందిస్తుందని చెప్పారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను ప్రభుత్వం అందిస్తుంది అని అన్నారు. విద్యా, వైద్యం సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ పురం రాంబాబు, మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి, సీనియర్ నాయకులు ఇందూరి రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్, దేనబోయిన ఎల్లయ్య, ఎండీ హుసేన్, కొత్తగట్టు రాజయ్య, తలబోయిన దేవయ్య, నమిండ్ల అగ్ని, యువ నాయకులు తప్పేట అఖిల్, మైదం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ రజనీకాంత్ ఒడిలో కూర్చున్న ఈ పిల్లవాడు తమిళనాడులో నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం



**తమిళనాడు : మే 31,**

మహ్మద్ యాసిన్ అనే బాలుడికి రోడ్డుపై 50 వేల రూపాయలు దొరికినవిఅతను నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆ డబ్బును పోలీసు అధికారికి ఇచ్చి నాకు ఈ డబ్బు రోడ్డుపై దొరికింది దీని యజమాని ఎవరో కనుగొని దానిని తిరిగి వారికి ఇవ్వండి" అని అన్నాడు దానికి పోలీస్ అధికారి ఆ పిల్లవాడిని ఈ డబ్బును నువ్వు ఎందుకు ఉంచుకోలేదని అడిగాడుఅంటే దానికి యాసిన్ ఈ డబ్బు ఎవరో కష్టపడి సంపాదించిన డబ్బు నాది కాదని దానిని నా దగ్గర ఎలా ఉంచుకోగలనని బదులిచ్చారుఅతని నిజాయితీని మెచ్చిన పోలీసు అధికారి నీకు నీకు ఏదైనా కోరిక ఉంటే చెప్పమని యాసిన్ ను అడిగాడువెంటనే యాసిన్ నాకు సూపర్ స్టార్ రజనీకాంత్‌ను కలవాలనే కోరిక ఉందని చెప్పాడు.వెంటనే పోలీసులు ఇట్టి విషయాన్ని సూపర్ స్టార్ రజనీకాంత్ కు తెలియజేయగా అందుకు స్పందించిన రజనీ కాంత్ యాసిన్ ను తన వద్దకు తీసుకు రమ్మని తెలిపారుఈ సందర్భంగా రజనీకాంత్ ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు ఈ పిల్లవాడి చదువు ఖర్చులన్నింటినీ తాను భరిస్తానని వాగ్దానం చేశాడుఅతను ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పాఠశాల/కళాశాలలో చదువు కోవచ్చని తెలిపారుఇప్పటి నుండి నేను ఈ బిడ్డను నా సొంత కొడుకులా చూసుకుంటానన్నారునిజాయితీ అనేది పుట్టుకతోనే ఉంటుంది, కులం మరియు మతం ద్వారా కాదని సూపర్ స్టార్ రజనీకాంత్ అన్నారు

# మా బొందలు మాయం చేశారు మాపై దాడి చేస్తున్నారు

**ఎసిపి కెపివి రాజ్ కు ఫిర్యాదు**



**ఇబ్రహీంపట్నం రూరల్ : మే 31 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగర కలాన్ చెరువు కట్ట ప్రక్కన ఫిరోజిగూడ లో సువర్ణ లక్ష్మి డెవలపర్స్ సంస్థ దాతర్ చెరువుకు ఆనుకొని ఉన్న తమ పూర్వీకుల సమాధులు తొలగించారంటూ ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు కు వారణాసి అంజయ్య, నిదానకవి జంగయ్య, నిదానకవి రాములు, ఇంకా పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.... గత 40,50 సంవత్సరాలుగా తమ పూర్వీకుల సమాధులు ఇక్కడే ఉన్నాయని, వాటిని తొలగించి కాలువగా మార్చారని, న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కి వెళ్లిన మాకు న్యాయం జరగలేదని, మేము సమాధులు ఉన్న స్థలానికి వెళితే సదరు వెంచర్ వాళ్ళు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మా పై దాడికి యత్నం చేశారని తెలియజేశారు, మాకు ఎలాగైనా న్యాయం చేయగలరని,ఎసిపి కెపివి రాజు కి ఫిర్యాదు చేశారు

# యువతీ మృతికి కారణమైన వ్యక్తి రిమాండ్ కు తరలింపు



**కల్వకుర్తి:మే 31** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని తిలక్ నగర్ కాలనీ కి చెందిన ఎరుకలి కృష్ణవేణి (23) శనివారం 24 వ తేదీన ఇంట్లో తెల్లవారుజామున ఉరి వేసుకొని మృతి చెందింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే అప్ప టికే మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, యువతి ఫోన్ చూడగా పట్టణానికి చెందిన ముత్యం యాదవ్ అనే యువకుడి తో మాట్లాడిన చివరి కాల్ నెంబర్ చూసి అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టి, నిందితుడి తో వివరాలు సేకరించారు. యువతి ఫోన్ డేటా ఆధారంగా, నిందితుడు ముత్యం యాదవ్ చనిపోవడానికి ప్రేరేపించాడని, అందుకే యువతి మృతి చెందింది అని,లభించిన ఆధారాల మేరకు కేసు నమోదు చేసి శని వారం 31 వ తేదీన అరెస్ట్ చేసి, అనంతరం రిమాండ్ కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

# విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

**జోగులాంబ గద్వాల. అలంపూర్ మే 31**

నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై నిరసన చేపట్టిన రైతులువిత్తన పత్తి రైతులకు న్యాయం చేయాలని ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ జోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పలు డిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాలపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని అడిషనల్ కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూజిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు మరియు ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక, రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ మరియు ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు



న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి ఇంకా న్యాయం జరకకపోతే త్వరలో న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టే విధంగా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు న్యాయం చేయాలని కోరగా దానికి సానుకూలంగా స్పందించి, సమావేశం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,వెంకట్రాములు,జమ్మన్న, గద్వాల,గట్టు,ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్,వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా,ప్రేమ్ రాజ్, దయాకర్, ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ,రాము, నాయకులు చిన్న రాముడు,ఆశన్న జమ్మన్న, కార్తీక్ నాగ రాజు మరియు ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏల్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి. ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న






కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజనాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా మున్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెళ్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది.



## నో స్మోకింగ్ డే....

- యువత స్మోకింగ్‌కు దూరం కావాలి



**విజయవాడ,మే31:** ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు.పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది. అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది. పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది.

## కెసిఆర్ మోడల్ అభివృద్దే కావాలి

- కాంగ్రెస్ అభివృద్ధిని గమనించండి
- కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు: వేముల

**నిజామాబాద్,మే31:** కెసిఆర్నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్దిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. తాము చేసిన అభివృద్దిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడం కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్దిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు.



## విద్యార్థుల వీసాల విలాపం

అగ్రరాజ్యం అమెరికాలో విదేశీ, ముఖ్యంగా భారతీయ విద్యార్థుల భవిష్యత్ అయోమయంలో పడింది. వీసా రద్దు చేయడం, ఒపిటిపై ఆంక్షలు విధించడం, ఫెడరల్ నిధుల కోతలు వంటివి ఆందోళనకు దారితీస్తున్నాయి. తాజాగా విద్యార్థుల వీసాల ఇంటర్వ్యూలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అమెరికాలోని కొన్ని విశ్వవిద్యాలయాల్లో అమెరికా వ్యతిరేక, హమాస్ అనుకూల భావజాలం పెరిగిపోతోందని, చైనా కమ్యూనిస్టు పార్టీతో కొంతమంది విద్యార్థులకు సంబంధాలు ఉంటున్నాయని ఇలా అనేక ఆరోపణలపై అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను అమెరికా ఇమ్మిగ్రేషన్ విభాగం అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. అయితే ఈ పరిశీలనకు అవసరమైన సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసే వరకు వీసాల బుకింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు అమెరికా అధికార యంత్రాంగం ప్రకటించింది. వీసాకు దరఖాస్తు ఫారమైన డిఎస్ 160 ద్వారా 201112 నుంచే సోషల్ మీడియా ఖాతాలను అడుగుతున్నారు. అయితే దరఖాస్తుదారుల ఖాతాలన్నిటినీ వేగంగా తనిఖీ చేసే విధానం ఇంకా లేకపోవడంతో ఎప్పుడు వీసాల ఇంటర్వ్యూలు ఉంటాయో తెలియడం లేదు.అమెరికా యూనివర్శిటీలు ఆగస్టు డిసెంబర్, జనవరి మే సెమిస్టర్లకు రెండుసార్లు ప్రవేశాలు కల్పిస్తాయి. సాధారణంగా భారతీయ విద్యార్థులు ఆగస్టు




డిసెంబర్ సెమిస్టర్‌నే ఎంపిక చేసుకుంటారు. దీంతో ఆరునెలల ముందునుంచే వీసా కోసం ప్రయత్నిస్తుంటారు. విద్యార్థులకు ఇచ్చే ఎఫ్1వీసాను నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అంటారు. అమెరికాలో పూర్తికాలం విద్యకు ఈ వీసా అవకాశం కల్పిస్తుంది. 2023 లో 1.03 లక్షల మంది భారతీయ విద్యార్థులకు వీసాలు అందగా, 202324 లో ఎఫ్1 వీసాలను భారీగా తగ్గించారు. 2024లో మొదటి 9 నెలల్లోనే భారతీయ విద్యార్థులు 38% మందికి అమెరికా వీసాలు తిరస్కరించింది. ఈ ఏడాది తొలి సెమిస్టర్ కోసం దాదాపు 78 వేల మంది వీసా కోసం దరఖాస్తు చేసుకోగా, ఇప్పటివరకు 24 వేల మందికి ఇంటర్వ్యూ తేదీలు వచ్చాయి. కొందరికి ఇంటర్వ్యూలు జరిగాయి.ఇందులో 6 వేలమంది వివిధ కారణాలవల్ల తిరస్కరణకు గురయ్యారు. ఇక 54 వేల మంది ఇంటర్వ్యూ తేదీ కోసం ఎదురు చూస్తున్నారు. అమెరికా అనుసరించే సోషల్ మీడియా వెట్టింగ్ విధానం విదేశీ విద్యార్థుల వీసా ప్రక్రియపై పెను ప్రభావం చూపనుంది. అంతేకాదు అమెరికా యూనివర్శిటీలపై ఆర్థిక భారం కూడా పడుతుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## చంద్రాచెర్ల గ్రామం లో రాముల గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న బహుజన యువజన రాష్ట్ర అధ్యక్షులు






**అనంతపురం 31:**మా స్వగ్రామం చంద్రాచెర్ల లో శ్రీ రామాలయం గుడి ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించి ఈ బృహత్కార్యం లో నన్ను కూడా భాగస్వామిని చేసినందుకు గ్రామ పెద్దలకు కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నమన్నారు అంతకు ముందుగా ప్రముఖ దళిత కవి డాక్టర్ నాగప్ప గారి సుందర రాజు 57వ జయంతి వేడుకల్లో అనంత పురం పట్టణంలోని పెన్షనర్ భవనం లో నిర్వహించిన సభలో నివాళులు అర్పించి మాట్లాడుతూ సమాజాన్ని తన కవిత్వం ద్వారా ప్రభావితం చేసి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకుని బానిసత్వాన్ని వీడనాడాలని తన రచనల ద్వారా నేటికీ మన మదిలో అగ్గి రాజేస్తున్న ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని ఈ సందర్భంగా తెలియజేశారు

## సున్నిపెంట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



**నంద్యాల :** జిల్లా శ్రీశైలం మండలంలోని సున్నిపెంట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాను.రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడి,అక్కడ అందుతున్న ఆరోగ్యసేవల నాణ్యతను సమీక్షించాను. గిరిజన ప్రాంతంలో ఉన్న ఈ సీహెచ్?సీ స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది.ప్రతి పౌరుడి శ్రేయస్సుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉంది. వైద్య సిబ్బంది సమర్ధవం తంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రభుత్వం నుండి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు

## ఫిష్ ఆయిల్ తీసుకుంటే ఇన్ని లాభాలా..? ఇందులో ఉండే పోషకాలు ఇవే..!




మంచి ఆరోగ్యం కోసం మంచి పోషకాహారం చాలా ముఖ్యం. ఆహారంతో పాటుగా శరీరానికి కొన్ని రకాల నూనెలు, కొవ్వులు కూడా తప్పనిసరిగా అవసరం. మంచి కొవ్వులు అనేవి శరీర కండరాలకి అవసరం. వాటిలో ఒకటే చేప నూనె. ఆహారంలో చేపల్ని తరచూ తినడం వల్ల మన శరీరానికి కావాల్సిన చేప నూనె సమృద్ధిగా అందుతుంది. లేదంటే.. చేప నూనె సప్లిమెంట్స్‌ని తీసుకోవడం వల్ల కూడా అందుతుంది. ఫిష్ ఆయిల్ అనేది చేపల నుంచి తీసిన ఒక రకమైన నూనె. ఇందులో ఉండే పోషకాలు.. లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం..ఫిష్ ఆయిల్‌లోని గుణాలు హార్ట్ హెల్త్, బ్రెయిన్ హెల్త్, ఇతర హెల్త్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. ఫిష్ ఆయిల్ బెస్ట్ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది అనేక చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుండి రక్షించడంలో సాయపడుతుంది. ఒక గ్రాము ఫిష్ ఆయిల్‌లో సుమారు 300 నుంచి 500 మిల్లీగ్రాముల ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి.చేపనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు. ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. పలు అధ్యయనాల ప్రకారం.. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే మీ గుండె ఆరోగ్యం, బ్రెయిన్ హెల్త్‌తో పాటు చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి.ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చేపనూనెలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఐకోసాపెంటోనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం. ఇది ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో మెడిసిన్‌లా పనిచేస్తుంది. ఇది గుండె జబ్బులా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఫిష్ ఆయిల్ క్యాప్సుల్‌లో 400 నుంచి1000 ఐయూ పరిమాణంలో విటమిన్ డి లభిస్తుంది. ఎముకలను బలంగా మార్చడంలో ఇది సహాయపడుతుంది. విటమిన్ డి కాల్షియం శోషణను కూడా మెరుగుపరుస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఐకోసపెంటెనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సేనోయిక్ ఆమ్లం చాలా లాభాలున్నాయి.ఫిష్ ఆయిల్‌లో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటిని ఆరోగ్యంగా మార్చుతుంది. ఫిష్ ఆయిల్ తీసుకుంటే కంటి సంబంధిత సమస్యలు రావు. కణాలు ఆరోగ్యంగా మారుతాయి. ఫిష్ ఆయిల్‌లో ఫిష్ ఆయిల్ సెలీనియం అధికంగా లభిస్తుంది. ఇది ఒక బలమైన యాంటీ ఆక్సిడెంట్. ఇది కణాలను ఆరోగ్యంగా మార్చుతుంది. వ్యాధినిరోధకశక్తిని బలంగా మార్చుతుంది. ఫిష్ ఆయిల్‌లో అతి తక్కువ మోతాదులో కాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను బలంగా మార్చుతుంది.

## దేశ సమగ్రత పరిరక్షణ మత సామరస్య దేశ సమైక్యత ఉగ్రవాదం నశించాలి జాతీయ సమైక్యత కాపాడాలి సిపిఎం

**కర్నూలు జిల్లా :** స్థానిక సిఐటియు కార్యాలయం నుండి భీమా సర్కిల్ వరకు సిపిఎం పార్టీ మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో జాతి సమైక్యత ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీ ముగింపు సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులు పీఎస్ గోపాల్ అధ్యక్షతన జరిగింది.సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పీ ఈరన్న పట్టణ కార్యదర్శి డి లక్ష్మన్న మండల కార్యదర్శి కే లింగన్న మీరు మాట్లాడుతూ పహల్గంలో ఉగ్రవాదుల దాడుల మన దేశ ప్రజలు 26 మంది టెర్రరిస్టుల దాడుల్లో బలిగున్నారని ఈ ఉగ్రవాది దాడిని సిపిఎం పార్టీగా ఖండించాలని అన్నారు. కులం మతం జాతి భేదం లేకుం డా మన సమాజంలో అన్ని తరగతి ప్రజలు ఈ ఘాతకం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారని అంతే కాదు ఉగ్రవాదుల దాడుల నుండి బయటపడిన వారిని కాపాడింది ముస్లిం సోదరుని బహిరంగంగా ప్రకటించారు కాశ్మీర్ ప్రజలు కూడా ఈ హత్య




కాండను ఖండించారు టెర్రరిస్టుల హత్యకాండను వారి ఉద్వేశ పూరిత భావాజాలాన్ని మెజారిటీ మతోన్మాదంతో ఎదుర్కోలేరు ప్రజల సమైక్యత పైన లౌకిక విలువల పైన ఆధారపడి ఉగ్రవాద వ్యతిరేక పోరాటం సాగాలని కోరారు. అమెరికా ఆధిపత్య ధోరణి విడనాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ద్వంద ప్రమాణాలతో బిజెపి కపటత్వం ఈ సందర్భంగా బయట పడిందని అన్నారు.లౌకిక పార్టీ అయిన తెలుగుదేశం అధికారంలోకి వచ్చి దేశ సమైక్యతను మతసామరస్యాన్ని రాష్ట్ర హక్కులను కాపాడడం కోసం ప్రతిపక్షాలతో కలిసి గతంలో పోరాడిందని ఇప్పుడు బిజెపితో జత కట్టడం దుర్మార్గమని అన్నారు. కావున దేశ ప్రజలందరూ జాతి సమైక్యత కోసం ఉగ్రవాదం తరిమికొట్టాలని పిలుపునిచ్చారు విద్వాన్మాదానికి వ్యతిరేకంగా మతసామరస్యం దేశ సమైక్యత రాజ్యాంగ రక్షణ కోసం భారతదేశ ప్రజలందరూ ఐక్యమత్యంగా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సి ముక్కన్న అజీమ్ ఖాన్ తిప్పన్న, తిక్కన్న నాగరాజు వీరేషు రాజు నీలకంఠ వెంకటేష్ మల్లయ్య నరసప్ప చాంద్బాషా, ఇక్బాల్, శ్రీనివాసులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ యార్డు అభివృద్దే లక్ష్యంగా పనిచేద్దాం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం 31** అట్టహాసంగా మార్కెట్ యార్డు చైర్మన్ వైస్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు కొత్తగా రూపు దిద్దుకోనున్న వాల్మీకి సర్కిల్ నమూనా విడుదల చేసిన ఎమ్మెల్యే అమిలినేని కూటమి ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడిన మార్కెట్ యార్డు కమిటీ అందరి సహాయ సహాకారాలతో మార్కెట్ యార్డును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారుకళ్యాణదుర్గం పట్టణం మార్కెట్ యార్డులో మార్కెట్ యార్డు నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలతో కలసి పాల్గొన్నారుముందుగా మార్కెట్ యార్డు చైర్మన్ గా గోళ్ళ లక్ష్మీదేవి వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ చేత యార్డు కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మార్కెట్ యార్డు డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కీ:శే: గోళ్ళ బాదన్న తెలుగుదేశం పార్టీకి మార్కెట్ యార్డు అభివృద్ధికి విశేష కృషి చేశారని నేడు అదే కుటుంబం నుంచి ఆయన కోడలు లక్ష్మీదేవి రమేష్ కు యార్డు చైర్మన్ గా అవకాశం కల్పించామని మామ బాటలోనే యార్డు అభివృద్ధికి కృషి చేయాలని కోరారు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డును అభివృద్ధి చేయాలని అందుకోసం ఇక్కడ వ్యాపారాలు జరిగేందుకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు. రైతుల కోసం ఉండేందుకు విశ్రాంతి గదులు మంచి నీరు పంట నిలువ చేసుకునేందుకు గోడౌన్లు కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయాలని కమిటీ సభ్యులు కలసి రైతులకు సౌకర్యాలు కల్పించి వ్యాపారాలు బాగా జరిగేలా చూడాలన్నారు యార్డు ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని గొర్రెలు పశువుల వ్యాపారాలు పండ్ల వ్యాపారాలు బాగా జరిగేలా రైతులకు అవగాహన కల్పించి తగిన వసతులు కల్పించాలని తెలిపారు అక్కడే వాల్మీకి సర్కిల్ అభివృద్ధి నమూనాను ఎమ్మెల్యే అమిలినేని విడుదల చేశారు నూతన వాల్మీకి విగ్రహం అక్కడ ఏర్పాటు చేయబోయే అభివృద్ధి నమూనాను విడుదల చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు అనంతరం



మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు స్వయంగా భోజనం వడ్డించారు

## వెన్నుపోటు దినోత్సవం నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

### శ్రీమతి బుట్టా రేణుక గారు

**ఎమ్మిగనూరు :** నియోజకవర్గంలో వ్యూహాత్మక సమీక్షా సమావేశం, నిరసన ర్యాలీపై దిశానిర్దేశం ఎమ్మిగనూరు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు జూన్ 4వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గలలో నిర్వహించనున్న “వెన్నుపోటు దినోత్సవం” అనే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నియోజకవర్గ స్థాయిలో సమావేశం శుక్రవారం నిర్వహించబడింది. ఈ సమీక్షా సమావేశానికి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రఘు గారు,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గారు, రాష్ట్ర విరశైవ లింగాయత్ విభాగం అధ్యక్షులు వై. రుద్రగౌడ్ గారు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు,రాష్ట్ర మేధావుల పోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్ లక్ష్మీకాంత్ రెడ్డి గారు,రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, సమావేశంలో నాయకులు మాటాడుతూ “పది లక్షల ఉద్యోగాలు, ఉచిత బస్సు ప్రయాణాలు,తల్లికి వందనం,20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి ఎన్నో హామీలతో



ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది కాలం గడిచినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోవడం అనేది నిజమైన వెన్నుపోటు. ఈ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బోధించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది” అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సమావేశంలో పార్టీలో బలోపేతం సాధించడానికి, స్థానిక స్థాయిలో చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలకు, గ్రామం నుండి బూత్ స్థాయికి విస్తరించే వ్యూహాలకు సమగ్ర దిశానిర్దేశం ఇచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటా వెళ్లి ప్రజలతో నేరుగా చేరి, కూటమి మోసాలను ఎండగట్టే పనిలో నిబద్ధతగా పాల్గొనాలని నాయకత్వం సూచించింది.అటువంటి కార్యక్రమాల్లో భాగంగా, ఎమ్మిగనూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి తహసీల్దారు కార్యాలయం వరకు నిరసన ర్యాలీని జయప్రదం చేయాలన్న పిలుపును కూడా శ్రీమతి బుట్టా రేణుక గారు పార్టీ శ్రేణులకు మరియు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ చర్యల ద్వారా ప్రజల్లో ఉన్న అసంతృప్తిని బలంగా బయటపెడుతూ, కూటమి ప్రభుత్వ అసమర్థతకు ప్రజాస్వామ్య రూపంలో వ్యతిరేకతను వ్యక్తం చేయాలని పార్టీలో స్పష్టంగా నిర్ణయించారు.శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ: “వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలుపు మేరకు జూన్ 4న నిర్వహించనున్న ‘వెన్నుపోటు దినోత్సవం’ నిరసన కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలోని, ప్రతి బూత్ స్థాయిలోని ప్రజలతో కలిసి విజయవంతం చేయాలి. పార్టీ కార్యకర్తలందరూ పట్టుదలతో ముందుకు రావడం ద్వారా కూటమి మోసాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. ఈ ఉద్యమం ప్రజల హక్కుల కోసం సాగించే ఉద్యమంగా మారాలి” అని ప్రత్యేకంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపిటీసీలు,వార్డు మెంబర్లు,జిల్లా/నియోజకవర్గ కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు,మండల/పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యోగాంధ్రను విజయవంతం చేయండి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు

**అనంతపురం 31:**ఈ నెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో రికార్డు స్థాయిలో యోగాలో పాల్గొననున్నారని అదే స్ఫూర్తితో కళ్యాణదుర్గం పట్టణంలో 40 వేల మందితో యోగా దినోత్సవాన్ని నిర్వహిద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపాలిటీలోని ఆర్పీ, వీపీలకు పిలుపునిచ్చారుఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో మున్సిపల్ కమీషనర్ డ్వాక్రా సంఘాల సిబ్బంది, మున్సిపాలిటీలోని ఆర్పీ, వీపీలతో ఎమ్మెల్యే అమిలినేని సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రతి వార్డులో తిరిగి వారికి తెలియజేయాలని, అలాగే ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల




దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలన్నారు నేటి నుంచి యోగాంధ్రా కార్యక్రమానికి సంబంధించి వార్డుల్లో తిరిగి ఆన్లైన్



చేయించి అధిక సంఖ్యలో యువత, విద్యార్థులు ప్రజలు పాల్గొనేలా అవగాహన కల్పించాలని మున్సిపల్ సిబ్బంది కూడా ప్రతి పాఠశాలను సందర్శించి వారికి అవగాహన కల్పించి యోగాంధ్రాలో భాగస్వామ్యులను చేయాలని సూచించారు

## వయసు పెరిగే కొద్దీ కళ్ళు మసకబారతాయెందుకు? మీ చూపును కాపాడుకునే సూపర్ టిప్స్..

వయసు పెరిగే కొద్దీ మన శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. వాటిలో ముఖ్యమైనది కంటి చూపులో మార్పు. చిన్నప్పుడు స్పష్టంగా కనిపించినవి, వయసు పెరిగే కొద్దీ మసక బారడం,దగ్గరివి సరిగా కనిపించకపోవడం వంటివి సహజం. అయితే, ఈ మార్పులు ఎందుకు వస్తాయి? వీటిని ఎలా ఆలస్యం చేయవచ్చు? అనే విషయాలపై మెధావి స్కిల్స్ యూనివర్సిటీ పరిశోధకులు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.వయసు పెరిగే కొద్దీ మన శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి.వాటిలో ముఖ్యమైనది కంటి చూపులో మార్పు. చిన్నప్పుడు స్పష్టంగా కనిపించినవి, వయసు పెరిగే కొద్దీ మసకబారడం, దగ్గరివి సరిగా కనిపించకపోవడం వంటివి సహజం. అయితే, ఈ మార్పులు ఎందుకు వస్తాయి? వీటిని ఎలా ఆలస్యం చేయవచ్చు? అనే విషయాలపై మెధావి స్కిల్స్ యూనివర్సిటీ పరిశోధకులు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు.కంటి చూపులో మార్పులు:మన కన్ను కాంతిని వంచే విధానంలో మార్పుల వల్లే సాధారణ కంటి సమస్యలు వస్తాయి. ఇందులో మయోపియా (దగ్గరి చూపు), హైపర్‌మెట్రోపియా (దూరపు చూపు), మరియు ప్రెస్బియోపియా (వయసు పెరిగే కొద్దీ దగ్గరి వస్తువులపై దృష్టి పెట్టలేకపోవడం) వంటివి ఉంటాయి. పరిశోధన ప్రకారం, వయసు పెరిగే కొద్దీ కంటిలోని లెన్స్ బిగుసుకుపోవడం,దృష్టిని కేంద్రీకరించే కండరాలు బలహీన పడటం వల్ల కంటి చూపులో మార్పులు వస్తాయని డాక్టర్ అయన్ ఛటర్జీ వివరించారు.వివిధ వయసులలో కంటి చూపు: 20లలో: ఈ వయసు వారిలో మయోపియా (దగ్గరి చూపు) ఎక్కువగా కనిపిస్తుంది. అధ్యయనం ప్రకారం, 30 ఏళ్ల లోపు వారిలో 28.5% మంది మయోపియాతో బాధపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఎక్కువ సమయం స్క్రీన్ల ముందు గడపడం, అవుట్‌డోర్ కార్యకలాపాలు తగ్గడం అని డాక్టర్ ఛటర్జీ తెలిపారు. 30లలో,40లలో:30 లలోహైపర్‌మెట్రో పియా (దూరపు చూపు) సాధారణమవుతుంది. చిన్న అక్షరాలు చదవడానికి ఇబ్బంది పడటం మొదలవుతుంది. 40లలో ప్రెస్బియోపియా (దగ్గరి చూపు మసకబారడం) వస్తుంది. పుస్తకాలు దూరం పెట్టి చదవడం, ఫోన్‌లోని అక్షరాలను పెద్దవిగా చేయడం వంటివి ఈ దశలో కనిపిస్తాయి.కంటి పరీక్షలు ఎందుకు ముఖ్యం?ఈ మార్పులు క్రమంగా జరుగుతాయి కాబట్టి, దృష్టి గణనీయంగా క్షీణించే వరకు మీరు వాటిని గమనించకపోవచ్చు. అందుకే సాధారణ కంటి పరీక్షలు చాలా అవసరం. “సకాలంలో సరైన లెన్స్‌లను సూచించడం ద్వారా కంటి చూపును కాపాడవచ్చు, మరింత క్షీణించకుండా నిరోధించవచ్చు” అని డాక్టర్ ఛటర్జీ సూచించారు.కంటి ఆరోగ్యాన్ని కాపాడటానికి చిట్కాలు:వార్షిక కంటి పరీక్షలు: మీ కంటి చూపు బాగానే ఉందని భావించినా, ఏటా కంటి పరీక్ష చేయించుకోండి.స్క్రీన్ సమయం తగ్గించండి: స్క్రీన్ సమయాన్ని తగ్గించి, ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 20 అడుగుల దూరంలో ఉన్న వస్తువును 20 సెకన్ల పాటు చూడండి (20-20-20 నియమం).బహిరంగ కార్యకలాపాలు: ముఖ్యంగా



పిల్లలు, యువకులు బయట ఎక్కువ సమయం గడపడం వల్ల మయోపియాను నివారించవచ్చు.లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు: మసకబారిన దృష్టి, కంటి ఒత్తిడి లేదా తలనొప్పి వంటివి కంటి సమస్యలకు తొలి సంకేతాలు కావచ్చు.సరియైన లెన్స్‌లు వాడండి: వైద్యులు సూచించిన కళ్లద్దాలు లేదా కాంటాక్ట్ లెన్స్‌లను తప్పనిసరిగా వాడాలి.మీ కళ్ళు ఎల్లప్పుడూ ఒకేలా ఉండవు. అవి నిరంతరం మారుతూ ఉంటాయి. ప్రారంభ దశలోనే గుర్తించడం, సరళమైన మార్పులు చేసుకోవడం ద్వారా మన కళ్ళను ఆరోగ్యంగా, స్పష్టంగా ఉంచుకోవచ్చు.

# ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర



2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్- 2కు అర్హత సాధించింది. ముల్లాన్‌పుర్ వేదికగా శుక్రవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్ మ్యాచ్‌లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్? టైమ్?కు బంతినిచ్చాడు. తన బౌలింగ్?లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తైయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్?లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్?లో గుజరాత్?కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్? ఓ లైవ్ స్ట్రీమింగ్? ప్లాట్?ఫామ్?తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్?లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్?- 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్?తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్?లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్?కు అర్హత సాధిస్తుంది.



# సూర్యకుమార్ ఒంటి కాలుతో కూడా ఆడగలడు

## • సూర్యకుమార్ గాయం పై కోచ్ జయవర్ధనే

ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ ఉత్కంఠభరితంగా 20 పరుగుల తేడాతో విజయం సాధించిన నేపథ్యంలో, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ గాయం గురించిన ఊహాగానాలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. అయితే, ఈ విషయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే స్పష్టత ఇచ్చారు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జయవర్ధనే సూర్యకుమార్ ఫిట్‌నెస్ విషయంలో అభిమానులకు భరోసానిచ్చారు. "ఇవి చిన్న గాయాలే, కొంచెం బ్యాండేజ్ వేస్తాము, కొంచెం విశ్రాంతి తీసుకుంటాము. కానీ ఈ అబ్బాయిలు ఒక కాలుతో కూడా ఆడగలిగే వారే" అంటూ ఆయన హాస్యంగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు సూర్యకుమార్ గాయం విషయంలో ఎలాంటి తీవ్రమైన ఆందోళనలు అవసరం లేదన్న సంకేతాన్ని స్పష్టంగా ఇచ్చాయి.జయవర్ధనే మాటల ప్రకారం, తీవ్రమైన ఐపీఎల్ షెడ్యూల్ కారణంగా చిన్నపాటి శారీరక ఇబ్బందులు సహజమేనని, కానీ వైద్య బృందం నుండి ఎటువంటి గంభీర గాయాల సమాచారం లేదని స్పష్టం చేశారు. ముంబై ఇండియన్స్ ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ చేస్తున్న నేపథ్యంలో, ప్రధాన ఆటగాళ్ల ఫిట్‌నెస్ కీలకం. ఈ నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గానే ఉన్నాడన్న సమాచారం ముంబై అభిమానులకు ఊరటనిచ్చింది. సూర్యకుమార్ యాదవ్ ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై 20 బంతుల్లో 33 పరుగులు చేశాడు. ఇందులో ఒక బౌండరీతో పాటు మూడు అద్భుతమైన సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌తో అతను ఈ సీజన్‌లో 25 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసినది 15వ సారి, ఇది %ు%20 చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధికం కావడం విశేషం. 15 మ్యాచ్‌ల్లో 167.83 స్ట్రైక్ రేట్, 67.30 సగటుతో 673 పరుగులు చేసి ముంబై జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ప్రస్తుతం %ఖూా% 2025 పరుగు పట్టికలో అతను రెండో స్థానంలో ఉండగా, ప్రతిష్టాత్మక ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ చేస్తున్నారు.ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌ను అట్టడుగున ప్రారంభించినా, సూర్యకుమార్ వంటి ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో జట్టు మళ్లీ పుంజుకుంది. 14 లీగ్ మ్యాచ్‌లలో 8 విజయాలతో ప్లేఆఫ్స్‌కు చేరడం ద్వారా ముంబై తమ మళ్లీ తేరుకునే శక్తిని నిరూపించింది. జట్టు విజయాల్లో సూర్యకుమార్ స్థిరత్వం, దూకుడు, ఫిట్‌నెస్ కీలకంగా నిలిచాయి. అతను ఆటలో కొనసాగుతున్న సమర్థతను పరిశీలించినప్పుడు, "ఒక కాలుతో కూడా ఆడ

# కొన్ని తప్పిదాలే మా కొంప ముంచాయి

## ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్



ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3-4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్ల లయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. ఛేజింగ్ చేయడానికి క్రీజులోకి దిగినప్పుడు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలనుకున్నాం. అదే మా ముందున్న ఏకైక విషయం. సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే చెప్పాం. ఆ ఇద్దరు ఆటగాళ్లు కూడా మ్యాచ్ గెలవడమే మా లక్ష్యం అన్నట్లు ఆడారు. సుందర్ విలువైన పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ ఔట్ కావడం మ్యాచ్ ను మలుపుతిప్పింది. ఆ తరువాత వేగంగా పరుగులు చేయకపోవడంతో లక్ష్యానికి దూరమయ్యాం. సాయి సుదర్శన్ ఈ సీజన్‌లో గుజరాత్‌కు అద్భుతంగా ఆడి విజయాలు అందించాడు. ఈ పిచ్‌లో 210 పరుగుల టార్గెట్ వరకు ఛేజ్ చేయవచ్చు. కానీ ఫీల్డింగ్ లో చేసిన పొరపాట్లే మ్యాచ్ ను దూరం చేశాయని' గిల్ అన్నాడు.గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్-2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ ఫిఫ్టీ (50 బంతుల్లో 81, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), టాప్ స్కోరర్ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన గుజరాత్ 6 వికెట్లకు 208 పరుగులకే పరిమితమై 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ భారీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో 80, 10 ఫోర్లు, 1 సిక్సర్లు)తో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ సుందర్ సైతం (24 బంతుల్లో 48 పరుగులు) జట్టును గెలిపించేందుకు విఫల ప్రయత్నం చేశారు.

# విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌పై తీవ్ర దుమారం



## • ఓవరాక్షన్ గా ఫీలౌతున్న అభిమానులు

ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంట పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి.ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.





# రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్

2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబ యి క్వాలిఫయర్- 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు: 9x4, 4x6) ఈ మ్యాచ్?లో సూపర్ ఇన్నింగ్స్?తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటే?ఈ మ్యాచ్?లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్?లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్?లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్?లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్?తో బంతిని స్టాండ్స్?లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్?లో రషీద్ రెండు సిక్స్?లు సమర్పించుకున్నాడు.ఈ క్రమంలోనే ఐపీఎల్?లో సింగిల్ సీజన్?లో అత్యధిత సిక్స్?లు ఇచ్చిన బౌలర్?గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్?పై ఉండేది. 2022 ఎడిషన్?లో సిరాజ్ 31 సిక్స్?లు ఇచ్చాడు. తాజా సీజన్?లో రషీద్ 33 సిక్స్?లతో సిరాజ్?ను అధిగమించాడు.

# ఐపీఎల్ కప్‌పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్ బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు

- గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభశూచకం
- నంది అవార్డులను కూడా ఏపి పునరుద్ధరించాలి
- నటుడు, నిర్మాత ఆర్ . నారాయణమూర్తి



ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయి ంది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.



# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు

- ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హిట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

**- రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్**

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కున్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమిట్మెంట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు.ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.



# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

- తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక



మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొండారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# ఆ కోరిక అలాగే మిగిలిపోయింది: మోహన్‌బాబు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప'. మంచు మోహన్ బాబు సమర్పణలో ఈ మూవీ పాన్ ఇండియా సినిమాగా రూపొందించారు. అన్ని చిత్ర పరిశ్రమల నుంచి అగ్ర నటులు ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శివరాజ్ కుమార్ తదితరులు ఈ మూవీలో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ.. కన్నడలో సినిమా చేయాలని ఎప్పటి నుంచో కోరిక ఉందని.. కానీ ఆ కోరిక అలాగే మిగిలిపోయిందన్నారు.

# 'పోలీస్ కంప్లెయింట్' ఫస్ట్ లుక్



నటి వరలక్ష్మి శరత్ కుమార్ తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో ఆమె నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేశామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని నిర్మాతలు సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ తెలిపారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861